ప్రజాశక్తి

గురువారం 20 జులై 2023 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా





వార్తలు లోపలి పేజీల్లో



మచిలీపట్నం నియోజకవర్గ సమీక్షలో మాట్లాడుతున్న మంత్రి రోజా

పనులు పూర్తి చేయకపోతే ఎలా

మచిలీపట్నం నియోజకవర్గ సమీక్షలో మంత్రి రోజా



ఆస్పత్రిని ప్రారంభిస్తున్న మంత్రి వనిత

అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లు

అభివృద్ధి పనుల ప్రారంభోత్సవంలో మంత్రి తానేటి వనిత

వార్తలు లోపలి పేజీల్లో



అంబేద్కర్ విగ్రహ ప్రారంభోత్సవ సభలో మాట్లాడుతున్న మంత్రి నాగార్జున

అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ఎదగాలి

విగ్రహం ప్రారంభోత్సవంలో మంత్రి నాగార్జున

అధికారపక్షమే..విపక్షం..!!

- జడ్‌పిలో గళమెత్తిన ప్రజాప్రతినిధులు
- విద్య హక్కు చట్టం అమలు తీరుపై మండిపాటు
- కాల్వల మరమ్మతులపై అసంతప్తి

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఉమ్మడి కృష్ణాజిల్లా జడ్‌పి సర్వసభ్య సమావేశంలో అధికారపక్షమే ప్రతిపక్షమైంది. పలు సమస్యలపై అధికార పార్టీ ప్రజాప్రతినిధులు గళమెత్తారు. ఏలూరు కలెక్టర్, ఆ జిల్లాకు చెందిన కొందరు అధికారులు సమావేశానికి గైర్హాజరు కావడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అపరిష్కృతంగా ఉన్న పలు ప్రజా సమస్యలను ఏకరువుపెడుతూ అధికారులను నిలదీశారు. మచిలీపట్నంలోని జడ్‌పి కన్వెన్షన్ హాల్లో జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన సర్వసభ్య సమావేశం జరిగింది. విద్యారంగంపై జరిగిన చర్చలో



జడ్‌పి సమావేశంలో మాట్లాడుతున్న చైర్‌పర్సన్ ఉప్పాల హారిక

శాసనమండలి సభ్యులు టి.కల్పలతారెడ్డి మాట్లాడుతూ నాన్ టీచింగ్ స్టాఫ్ ఎక్కువ మంది ఉన్న చోట నుంచి అసలు లేని పాఠశాలలకు సర్దుబాటు చేయాలని కోరారు. ఎంఎల్‌సి మొండితోక అరుణ్‌కుమార్ మాట్లాడుతూ వీరులపాడు మండలం పొన్నవరంలో పూర్తిస్థాయిలో స్కూలు నిర్మించకుండానే తరగతులు నిర్వహిస్తున్నారని, ఇది పలు ప్రమాదాలకు దారి తీయొచ్చని హెచ్చరించారు. నాడు-నేడు (మిగతా 6లో)

సిసిఆర్‌సిలు, బ్యాంకు రుణాల్లో...కౌలు రైతులకు అన్యాయం



పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు

పంట సాగు హక్కు ధ్రువీకరణ పత్రాలు (సిసిఆర్‌సిలు) మంజూరులోనూ, పంటల పెట్టుబడులకు బ్యాంకు రుణాలు మంజూరులో కౌలు రైతులు అన్యాయానికి గురవుతున్నారని పిడిఎఫ్ ఎంఎల్‌సి కెఎస్.లక్ష్మణరావు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయం, ఇరిగేషన్ అంశాలపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ కృష్ణాజిల్లాలో 52,570 సిసిఆర్‌సిలు ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకున్నారని, కానీ 34,061 మాత్రమే (మిగతా 6లో)

సిఎంఒ, సిఎస్ కార్యాలయాల వద్ద నిరసనకు తీర్మానించండి

మాజీ మంత్రి, మచిలీపట్నం ఎంఎల్ఎ పేర్ని తీవ్ర వ్యాఖ్యలు



"ఏలూరు జిల్లా కలెక్టర్, ఆ జిల్లా అధికారులు, మరి కొందరు గత రెండు జడ్పీ సమావేశాలకు గైర్హాజరయ్యారు. ఏలూరు జిల్లాలో విలీనమైన నూజివీడు, కైకలూరు ఎంఎల్‌ఎలు, ప్రజాప్రతినిధులు ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశానికి వచ్చి ఉపయోగం ఏముంది? నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న ఏలూరు కలెక్టర్ జడ్‌పి సమావేశాలకు వస్తారో రారో తెలుసుకోండి, రానంటే (మిగతా 6లో)

బ్యాంకుల జాతీయూకరణ లక్ష్యం నీరుగారుతోంది

అఖిల భారత బ్యాంకు అధికారుల సమాఖ్య ఆందోళన

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశ సర్వతోముఖాభివద్ధిని కాంక్షిస్తూ నాడు తీసుకున్న బ్యాంకుల జాతీయీకరణ లక్ష్యం నీరుగారుతోందని అఖిల భారత బ్యాంకు అధికారుల సమాఖ్య ఆందోళన వ్యక్తం చేసింది. దేశంలో 55వ బ్యాంకుల జాతీయీకరణ దినోత్సవం సందర్భంగా అఖిల భారత బ్యాంకు అధికారుల సమాఖ్య నేతత్వంలో నగరంలోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా పరిపాలనా కార్యాలయం వద్ద బుధవారం ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా సమాఖ్య జాతీయ ప్రదాన కార్యదర్శి కిషోర్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి వైవి సత్యన్నారాయణ మాట్లాడుతూ దేశ నిర్మాణ ప్రక్రియలో అవిశ్రాంతంగా పనిచేస్తున్న బ్యాంకు ఉద్యోగుల న్యాయమైన డిమాండ్ల సాధన అత్యావశ్యకమన్నారు. సామాజిక లక్ష్యాలను అనుసరించి ప్రభుత్వ రంగ బ్యాంకులు వివిధ కొలమానాలలో ప్రైవేట్ రంగ బ్యాంకులను మించి పని చేస్తున్నాయన్నారు. జన్‌ధన్ ఖాతాల పరంగా 16.5 బిలియన్ల ఖాతాలను ప్రభుత్వ రంగ బ్యాంకులు ప్రారంభించగా, ప్రైవేట్ రంగ బ్యాంకులు కేవలం 68 మిలియన్ జన్-ధన్ ఖాతాలను మాత్రమే తెరిచాయన్నారు. సమాజంలో ఆదాయ అసమానత సమస్యగా మారిందని, ఫలితంగా ఆర్థిక అసమానత్వాన్ని రూపుమాపటంలో ప్రభుత్వ రంగ బ్యాంకులు కీలక పాత్ర షోషించాయని గుర్తుచేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకులలో నియామకాల కొరత వల్ల ప్రస్తుత శ్రామికశక్తిపై విపరీతమైన ఒత్తిడి పెరుగుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉద్యోగులు జాతీయ విలువలను నిలబెట్టడం, అత్యంత నిబద్ధతతో పౌరులకు సేవ చేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారన్నారు. జాతీయూకరణపై అవగాహన కల్పించే క్రమంలో దేశవ్యాప్తంగా వారం రోజుల పాటు ప్రచార కార్యక్రమాలు చేపట్టనున్నామన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నేతలు విఆర్కె మోహన్, శ్రీనివాసరావు, నారయ్య, గౌస్, మూర్తి, యోబు, నటరాజ్ , రామిరెడ్డి, మురళీ కష్ణ, సూర్య ప్రకాష్ అజీమ్ బాషా తదితరులు పాల్గొన్నారు.



4.03 లక్షల గృహాల్లో సర్వే పూర్తి

- 2.32 లక్షల సర్టిఫికెట్లు పంపిణీ
- ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు



ప్రజాశక్తి - విజయవాడ : జిల్లాలో జగనన్న సురక్ష కార్యక్రమాన్ని గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి అధికారులు, వాలంటీర్లు, సచివాలయ సిబ్బంది ప్రతీ ఇంటిని సందర్శించి క్యాంపుల ద్వారా వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని జిల్లా కలెక్టర్ ఎస్ డిల్లీరావు చెప్పారు. జిల్లాలో విజయవంతంగా నిర్వహిస్తున్న జగనన్న సురక్ష కార్యక్రమంపై బుధవారం కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ జూన్ 24 నుండి ప్రారంభమైన 'జగనన్న సురక్ష' కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని 16 మండలాలు, 4 మున్సిపాల్టీలు, విజయవాడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో గల మొత్తం 605 సచివాలయాల కింద పనిచేస్తున్న 10,671 మంది వాలంటీర్లు ప్రతి ఇంటికీ వెళ్లారని చెప్పారు. జూలై 1 నుండి గ్రామ వార్డు సచివాలయల పరిధిలో ప్రత్యేక క్యాంపులను నిర్వహించి అర్హులైన వారికి ధృవపత్రాలను అందిస్తున్నామన్నారు. జిల్లావ్యాప్తంగా ఇప్పటికే 449 సచివాలయాల పరిధిలో క్యాంపులను నిర్వహించామన్నారు. చందర్లపాడు, ఎ.కొండూరు, ఇబ్రహీంపట్నం, రెడ్డిగూడెం మండలాలతోపాటు కొండపల్లి మున్సిపాలిటీ పరిధిలో జగనన్న సురక్ష (మిగతా 6లో)

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - భవానీపురం : భవానీపురం పరిధిలోని 11 కె.వి. భవానీపురం ఫీడర్ లైన్ల మరమ్మత్తులలో భాగంగా యం.ఐ.జి 1-బ్లాకులు, స్వాతి థియేటర్ రోడ్, మానవమందిర్ రోడ్, అమత అపార్ట్‌మెంట్ రోడ్, పోపూరివారి వీధి, హనుమాయ వీధి, గుడివాడ రామారావు వీధి, ప్రసాద్ హోటల్ రోడ్, లత హాస్పిటల్ రోడ్, ఎం.పీ.దాస్ వీధి, ఆకుల రాజేశ్వరరావు మిల్ రోడ్ మరియు చెట్ల బజార్ ప్రాంతాలలో ఈనెల 20వ తేదీ గురువారం ఉదయం 8.00 గంటల నుండి 10.00 గంటల వరకు (2గంటల) పాటు విద్యుత్ సరఫరా నిలిపివేయబడునని విజయవాడ టౌన్ కార్యనిర్వాహక ఇంజనీర్ బి.వి. సుధాకర్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. కావున వినియోగదారులు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

రూ.30లకు టమోటాలు పంపిణీ



ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గంలోని 44వ డివిజన్ నాలుగు స్తంభాలు సెంటర్‌లో గురువారం తెలుగుదేశం పార్టీ టమోటాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. టమోటాల రేటు పెరుగుదల నిరసనగా టమాట రేటు తగ్గేంతవరకు విజయవాడ పశ్చిమ నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాలు ఇన్చార్జి మాజీ ఎమ్మెల్సీ బుద్ధ వెంకన్న, బీసీ మైనార్టీ నాయకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆధ్వర్యంలో రోజుకో ప్రదేశంలో కేజీ రూ.30 లకే తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో టమోటాల పంపిణీ నాయకులు కాండ్రేగుల రవీంద్ర చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు రేగళ్ల లక్ష్మణరావు, పల్లి కిరణ్, పేరం సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

క్రైస్తవ స్మశానవాటికకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజకవర్గంలో క్రైస్తవ స్మశాన వాటిక కోసం ప్రత్యామ్నయ స్థలం కేటాయించాలని జనసేన నగర అధ్యక్షులు, రాష్ట్ర అధికార ప్రతినిధి పోతిన వెంకట మహేష్ డిమాండ్ చేశారు. బుధవారం 39వ డివిజన్‌లోని క్రైస్తవ స్మశానవాటికను పార్టీ 39వ డివిజన్ అధ్యక్షులు ఏలూరు సాయి శరత్ కమిటీ సభ్యులు, పార్టీ నాయకులతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా పోతిన వెంకట మహేష్ మీడియాతో మాట్లాడుతూ భవానీపురం క్రైస్తవ స్మశాన వాటికలో శవపేటికను తీసుకొని వెళ్లి నలుగురు నడిచే దారి లేదని, కుటుంబ సభ్యులతో కలిసి ప్రార్థన చేసే పరిస్థితి లేదన్నారు. డివిజన్ అధ్యక్షులు ఏలూరు సాయి శరత్ , ధారా రాము తదితరులు పాల్గొన్నారు.





పిల్లలకు 'డూలాస్' ఉచిత వైద్య పరీక్షలు

ప్రరజాశక్తి-నందిగామ : నందిగామ పట్టణంలోని రామన్నపేట రోడ్డులో డూలాస్ ట్రస్టు వారు ఉచిత చిన్నపిల్లల వైద్య క్యాంపు బుధవారం నిర్వహించారు. ఈ క్యాంపులో నందిగామ పట్టణంలో ఉన్న డూలాస్ ఇంగ్లీషు మీడియమ్ స్కూలు, గోల్డెన్ బడ్స్ ఇంగ్లీషు మీడియమ్ స్కూలు, వివేకానంద యుపి స్కూలు విద్యార్థులకు, ఉపాధ్యాయులకు వైద్యసేవలందించారు. అమెరికానుండి వచ్చిన డా.పగిడిపల్లి మణి ఆనంద్ ఈ ఉచిత క్యాంపు డా. తామస్ డా.హార్లిన్ ఉన్నారు. పిల్లలకు వైద్య సేవలు అందించారు. ఈ క్యాంపులో పాల్గొన్న తల్లిదండ్రులు డూలాసీ ట్ర స్టువారి సేవలను కొనియాడారు. క్యాంపులో న్యూట్రి షియన్ఫుడ్‌ను విద్యార్థుల కు, ఉపాధ్యాయులకు ఫుడ్ మిల్క్ పౌడరు డబ్బాలు, అవరమైన వారికి మందులు అందించారు. ఈ కార్యక్రమంలో వైద్యసేవలం దించిన వైద్యులకు ట్రస్టు సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డూలాస్ ట్రస్టు ఛైర్మన్ పగిడిపల్లి దేవ సహాయము, రత్నవినోద్ కుమార్, పోపూరి మత్యుంజయరావు పాల్గొన్నారు.

జీతాలు ఇప్పించండి : యుటిఎఫ్

ప్రజాశక్తి- నందిగామ : ఇటీవల జరిగిన మండల విద్యాశాఖ అధికారుల బదిలీల్లో నందిగామ మండల విద్యాశాఖ అధికారిగా పనిచేయుచున్న బి.బాలాజీ కంచికచర్ల మండలం విద్యాశాఖ అధికారి -2గా బదిలీపై వెళ్లారు. వీరు బుధవారం రిలీవ్ కాబడి కంచికచర్లలో జాయిన్ అయ్యారు. ఉపాధ్యాయుల వేతనంలో డ్రాయింగ్, డిస్పర్సింగ్ అధికారిగా ప్రభుత్వం ఎంఇఒ -1కు మాత్రమే ఉంటాయని ఎంఇఒ లేకపోవడం వల్ల జూన్ నెల వేతన బిల్లులు చేయలేదు. జులై నెల బిల్లుల సమయం వచ్చినా ఎంఇఒ స్థానం ఖాళీగా ఉండటంతో జీతాలు వచ్చే పరిస్థితి లేదు. ఎన్టీఆర్ జిల్లా డీఈఓ, విజయవాడ డి.ఐ .కె.రవికుమార్‌కి అదనపు బాధ్యతలు కేటాయించారు. కానీ ఆయన వారం రోజులైనా ఇంతవరకు బాధ్యతలు స్వీకరించలేదు. వేరే మండలానికి బదిలీ అయిన ప్రమోషన్ పొందిన ఉపాధ్యాయులు ఎల్పీసీలు కొరకు ఎదురుచూ స్తున్నారు. ఇప్పటికైనా ఎవరికో ఒకరికి ఇంచార్జ్ బాధ్యతలు కేటా యించి నంది గామ మండల పరిషత్ ఉపాధ్యాయులకు జీతం ఇప్పించాలని నంది గామ ఫ్యాప్టో ఉపాధ్యాయులు చిన్నం నరసింహారావు యుటి ఎఫ్ నందిగామ మండల ప్రధాన కార్యదర్శి, జిలాని ఎస్‌టియు నందిగామ మండల ప్రధాన కార్యదర్శి, ఎస్‌కే మౌలాలి ఏపీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కోరుతున్నారు.

వికలాంగులకు అండగా ప్రభుత్వం

ప్రజాశక్తి- నందిగామ : విభిన్న ప్రతిభావంతులకు వైయస్ జగన్ ప్రభుత్వం అండగా ఉంటుందని నందిగామ ఎంఎల్ఎ మొండితోక జగన్ మోహన్‌రావు పేర్కొన్నారు. బుధవారం నందిగామ పట్టణంలోని రెవెన్యూ సబ్ డివిజన్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో నియోజకవర్గంలోని పలువురు దివ్యాంగులకు ప్రభుత్వం నుండి మంజూరైన మూడు చక్రాల మోటార్ వాహనాలను బుధవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సమాజంలో దివ్యాంగులు వివక్షకు గురికాకుండా.. వారిలోని ప్రతిభను గుర్తించి వారికి అన్ని విధాలుగా అండగా ఉండి సహకారం అందించేలా ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందన్నారు. అందులో భాగంగానే విభిన్న ప్రతిభావంతులలో స్వయం ఉపాధిని పెంపొందించేందుకు రుణాల మంజూరు చేస్తూ చేయూతను అందిస్తున్నట్లు తెలిపారు. విద్యార్హత కలిగి, 70 శాతానికి పైబడి అంగ వైకల్యం కలిగిన వారికి ప్రైవేటు ఉద్యోగాలు చేస్తున్న వారికి వంద శాతం సబ్సిడీతో మూడు చక్రాల మోటార్ వాహనాలను ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో విభిన్న ప్రతిభావంతుల సీనియర్ సిటిజన్ సహకార సంస్థ రాష్ట్ర చైర్ పర్సన్ ముంతాజ్ పఠాన్, నందిగామ ఆర్డీఓ రవీంద్ర రావు, తహసీల్దార్ ఎస్. నరసింహారావు, నందిగామ మున్సిపాలిటీ కమిషనర్ ఎస్. జయరాం, తదితరులు పాల్గొన్నారు

నూతన మరుగుదొడ్ల పరిశీలన



ప్రజాశక్తి - వన్‌టౌన్ : దుర్గగుడి దేవస్థానం ఆధ్వర్యంలో కొండ దిగువన ఉన్న కనకదుర్గ నగర్‌లో భక్తుల సౌకర్యార్థం నిర్మించిన మరుగుదొడ్లను, వాటి యొక్క స్థితిగతులను దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు బుధవారం పరిశీలిం చారు. ఈ సందర్భంగా సిబ్బందితో మాట్లాడి వివరాలు తెలుసుకుని, భక్తులతో మాట్లాడారు. అనంతరం భక్తులకు మెరుగైన సేవల కొరకు శానిటేషన్ విభాగం అధికారులకు సూచనలు చేశారు.

ప్రభుత్వ పాఠశాలల్లో హాజరు శాతం పెంచాలి

ప్రజాశక్తి - కంచికచర్ల : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచేందుకు ఉపాధ్యాయులు కషి చేయాలని మండల విద్యాశాఖ అధికారి బి.బాలాజీ అన్నారు.. మండలంలోని గొట్టుముక్కల ఎంపిపి పాఠశాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలో త్రాగునీరు, మరుగుదొడ్లు, మధ్యాహ్నం భోజనం పరిశీలించారు పిల్లలతో కలిసి మధ్యాహ్నం భోజనం చేసి సంతప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ఆవరణ నిర్వహణపై ప్రధానోపాధ్యాయులను అభినందించారు. హాజరు పట్టిక పరిశీలించి 81 మంది పిల్లలకు 72 మంది హాజరైనట్లు 68 మంది పిల్లలు మధ్యాహ్నం భోజనం తీసుకున్నట్లు తెలుసుకున్నారు. పాఠశాలలో ఐదుగురు టీచర్లు హాజరయ్యారని గ్రహించారు. పాఠశాలలో విద్యార్థుల సంఖ్య పెరిగేలా చర్యలు తీసుకోవాలని ప్రైవేట్ పాఠశాలలకు వెళుతున్న విద్యార్థుల తల్లిదండ్రులకు బోధన విషయంలో పూర్తి హామీ ఇవ్వడం ద్వారా వారి పిల్లలు ప్రభుత్వ పాఠశాలలో చేరేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

అమర్నాథ్ గౌడ్ హంతకులను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : బాపట్ల జిల్లా రేపల్లెలో హత్యకు గురైన బిసి సామాజిక వర్గానికి చెందిన అమర్నాథ్ గౌడ్ కుటుంబానికి న్యాయం చేయాలని టిడిపి పశ్చిమ బిసిసెల్ అధ్యక్షులు నమ్మి భానుప్రకాష్ కోరారు. ప్రభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా తక్షణమే ఫాస్ట్ ట్రాక్ కోర్టు ఏర్పాటు చేసి నిందితులను వారం రోజులలో కఠినంగా శిక్షించాలని డిమాండ్‌చేశారు. లేకపోతే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. బుధవారం తెలుగుదేశం పశ్చిమ కార్యాలయంలో నమ్మి భాను ప్రకాష్ ఆధ్వర్యంలో అమర్నాథ్ గౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా నమ్మి భాను ప్రకాష్ మాట్లాడుతూ గంజాయి మత్తులో నలుగురు యువకులు తన సోదరిని వేధిస్తుంటే ప్రశ్నించినందుకు అమర్నాథ్‌గౌడ్‌ను పెట్రోల్ పోసి తగలపెట్టే అంత ఉన్మాదానికి ముఖ్యమంత్రి జగన్ రెడ్డి బాధ్యత వహించాలని విమర్శించారు. బీసీలకు అండగా ఉన్నామని చెప్పుకునే జగన్ రెడ్డి ఈ నాలుగేళ్లలో బీసీలపై ఇన్ని దారుణాలు జరుగుతుంటే ఎక్కడా కూడా నోరెత్తి మాట్లాడిందిలేదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నగరాల సాధికార సమితి కన్వీనర్ మరుపిళ్ల తిరుమలేష్ ,మాజీ కార్పొరేటర్ యేదుపాటి రామయ్య, పశ్చిమ నియోజకవర్గం బీసీసెల్ కార్యదర్శి నందం భవాని ప్రసాద్ పాల్గొన్నారు.

20 , 21 తేదీల్లో విఆర్‌ఎల రిలే దీక్షలు



ప్రజాశక్తి - నందిగామ : జూలై 20,21 తేదీల్లో రాష్ట్రవ్యాప్తంగా విఆర్‌ఎల రిలే నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని, వీఆర్‌ఎలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని సిఐటియు నాయకులు కోరారు. బుధవారం నందిగామ తాసిల్దార్ ఎస్ నరసింహారావుకు వీఆర్‌ఏలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నందిగామ మండల కార్యదర్శి కటారపు గోపాల్ మాట్లాడుతూ వీఆర్‌ఏలకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని కోరారు. డిఏ 10,900 ఇవ్వాలని, వీఆర్‌ఏ నుండి 2021 నుండి జీతంలో కట్ చేసిన డీఎ తిరిగి చెల్లించాలని అన్నారు. వీఆర్‌ఏల సమస్యలపై నందిగామ తాసిల్దార్ ఎస్ నరసింహా రావు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో వీఆర్‌ఏల సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షుడు కుక్కల శ్రీనివాస రావు, వీఆర్‌ఏ సంఘం నాయకులు జి.జానకి రామయ్య, షేక్ జాని, ఏ హేమలత, జీ వరలక్ష్మి, ఎస్ఎఫ్ఐ నాయకులు హసేన్, గోపీనాయక్, గోపికష్ణ, వెంకటరవి తదితరులు పాల్గొన్నారు.

ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఫొటో షూట్

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : ఎన్‌ఆర్‌ఇజిఎస్ ఫిల్మ్ షూట్ నిమిత్తం బుధవారం రెడ్డిగూడెం పిఆర్ & ఆర్డీ ఆఫీస్ నుండి ఒక టీమ్ రంగాపురం అమత సరోవర్ వర్క్ మోడల్ స్కూల్ దగ్గర, రెడ్డిగూడెం అమత సరోవర్ వర్క్ దగ్గర ఫొటో షూట్ నిర్వహించారు. ఈ విషయాన్ని ఎపిఒ భాస్కరరావు తెలిపారు. ఈ కార్యక్రమంలో కన్నన్ డైరెక్టర్, సప్నా టీం, జిల్లా నీటి యాజమాన్య సంస్థ నుండి ప్లాంటేషన్ మేనేజర్ ఉషా, సతీష్ చంద్ర, సుబ్రమణ్యం, ఎపిడి మున్ని ,ఎండిఓ విష్ణు ప్రసాద్ , సిబ్బంది మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.





జయపాల్ సేవలు స్ఫూర్తిదాయకం : సామినేని

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: విదేశాల్లో ఉంటున్నప్పటికీ స్వస్థలమైన జగ్గయ్యపేట మండలంలోని చిల్లకల్లు గ్రామంతో పాటుగా నియో జకవ ర్గంలో పలు గ్రామా లలో తమ వంతు గా నిరు పేదల కు సేవా కార్య క్రమా లు చేస్తున్న జయపాల్ సేవలు స్ఫూర్తి దాయకమని ప్రభుత్వవిప్, స్థానిక శాసనసభ్యులు సామినేని ఉదయభాను అన్నారు. ఈ సందర్భంగా ఉదయభాను మాట్లాడుతూ మహిళలకు కుట్టు మిషన్లు నేర్పించి వారికి ఉచితంగా కుట్టు మిషన్లు అందజేయడంపై ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ ముత్తినేని విజయ శేఖర్, మాజీ ఎంపీపీ గుడపాటి శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు కుంచపు నారాయణ, మండల యూత్ ప్రెసిడెంట్ బజార్ సాయి, చిల్లకల్లు గ్రామ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

టిడిపికి బూత్ కన్వీనర్లే బలం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : తెలుగుదేశం పార్టీకి బూత్ కన్వీనర్లే బలం, వారు పార్టీ బలోపేతానికి కృషి చేయాలని టిడిపి పశ్చిమ మైనార్టీ నాయ కులు ఎంఎస్. బేగ్ పిలుపు నిచ్చారు. బుధవారం పశ్చిమ టిడిపి కార్యాలయంలో బూత్ కన్వీనర్లకు శిక్షణ శిబిరం జరిగింది. ఈ సందర్భంగా బేగ్ మాట్లాడుతూ నియోజక వర్గంలోని డివిజన్‌ను మూడు జోన్లుగా విభజించి షేక్ హబీబ్, సుకాసి కిరణ్ కుమార్, యేదుపాటి రామయ్యలను నియమించినట్లు తెలిపారు. 21 నుంచి ఆగస్టు 21 వరకు రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి బూత్‌లో ఓటర్ వెరిఫికేషన్ ప్రక్రియ జరుగుతుందని అన్నారు. ఓటర్ వెరిఫి కేషన్ నియోజకవర్గం పరిశీలకులు ముదికొండ శివ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో నియోజక వర్గం ఆర్‌టిఎస్ కన్వీనర్ కోడెబోయిన స్రవంతి, నాయకులు 44వ డివిజన్ టిడిపి డివిజన్ అధ్యక్షులు బొడ్డుపల్లి శ్రీనివాసరావు, బిసి సెల్ అధ్యక్షులు నమ్మి భానుప్రకాష్ తదితరులు పాల్గొన్నారు. తొలుత స్వర్గీయ ఎన్టీఆర్ విగ్రహా నికి పూలమాల వేసి నివాళులర్పించారు.



టాయిలెట్ల నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలోని సామినేని విశ్వనాథం మున్సిపల్ పార్క్‌లో టాయిలెట్ల నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర శంకుస్థాపన చేశారు. పార్కుకు వచ్చే వారు, ప్రయాణికుల సౌకర్యార్థం రూ.5 లక్షలతో టాయిలెట్లు నిర్మిస్తున్నట్లు తెలిపారు. పార్కులో ఉన్న గ్రీనరీని మరింత మెరుగు పరిచేందుకు, చిల్డ్రన్ జోన్, ఓపెన్ జిమ్‌లో మరిన్ని సదుపాయాలు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. రానున్న రోజుల్లో శాసన సభ్యులు, ప్రభుత్వ విప్ సామినేని ఉదయభాను ఆలోచనలను అనుసరించి పట్టణంలో పలు అభివద్ధి పనులను చేపట్ట డానికి శ్రీకారం చూడుతూ జగ్గయ్యపేట పట్ట ణాన్ని క్లీన్ జగ్గయ్యపేటగా తీర్చిదిద్దుతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్‌రావు, కౌన్సి లర్ సభ్యులు వట్టెం మనో హర్, పందుల రోశ య్య, గింజుపల్లి వెంకట్రావు, కన్నెబోయిన రామ లక్ష్మి, వైఎస్సార్సీపీ నాయకులు పాల్గొన్నారు.

పనులు పూర్తి చేయకపోతే ఎలా?


సమావేశానికి హాజరైన అధికారులు

కృష్ణాజిల్లా అధికారులపై మంత్రి రోజా ఆగ్రహం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

'అధికారులు స్తబ్దతగా ఉంటే అభివృద్ధి పనులు ఎలా పూర్తవుతాయి... పనులు పూర్తి కాకపోతే మేము ప్రజల వద్దకు వెళ్లినప్పుడు మమ్మల్ని నిలదీస్తారు... అభివృద్ధి పనులు వేగంగా పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా ముందుకు వెళ్లాలి' అంటూ కృష్ణాజిల్లా ఇన్‌ఛార్జి మంత్రి ఆర్‌కె రోజా అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా పరిషత్ సమావేశ హాలులో శాసనసభ్యులు పేర్ని వెంకట్రామయ్య (నాని) అధ్యక్షతన మచిలీపట్నం నియోజక వర్గంలో జరుగుతున్న అభివృద్ధి పనులపై నియోజకవర్గ సమీక్షా సమావేశం నిర్వహించారు. డ్వామా, పంచాయతీరాజ్, రోడ్లు భవనాల శాఖ, గృహ నిర్మాణం, టిడ్కో, ఆర్ డబ్ల్యూ ఎస్, విద్యాశాఖ, రెవిన్యూ, వ్యవసాయం, పౌరసరఫరాల శాఖ, మత్స్యశాఖ, మచిలీపట్నం మున్సిపాలిటీ, నీటిపారుదల శాఖ, వైద్య ఆరోగ్యశాఖ, వైద్య కళాశాల, ఫిషింగ్ హార్బర్, మచిలీపట్నం పోర్టు తదితర శాఖల అధికారుల ప్రగతి నివేదికలను వివరించారు. మంత్రి రోజా మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జనరంజకంగా జగనన్న పాలన కొనసాగుతుందని, మచిలీపట్నం నియోజవర్గంలో గతంలో ఎన్నడూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమం జోడు గుర్రాల మాదిరిగా పరుగులు పెడుతుందన్నారు. వివిధ శాఖలను సమన్వయ పరుస్తూ నాణ్యతలో రాజీపడకుండా అభివృద్ధి పనులను చేపట్టేందుకు నియోజకవర్గంలో ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని తెలిపారు. పరిపాలన ప్రజల వద్దకు వచ్చినప్పుడే ప్రతి ఒక్క సమస్య ప్రజాప్రతినిధులకు, అధికారులకు తెలిసే అవకాశం ఉంటుందని, స్థానిక ప్రజలకు రైతులకు ఉపయోగపడే విధంగా గ్రామ సచివాలయాలు, రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. మచిలీపట్నం నియోజవర్గంలో 26 గ్రామ సచివాలయాల నిర్మాణానికి రూ.9.90 కోట్లు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 26 రైతు భరోసా కేంద్రాలను రూ.5.66 కోట్లు విడుదల చేశారన్నారు. మచిలీపట్నం నియోజకవర్గంలో జల జీవన్ మిషన్ ద్వారా 212 పనులకు రూ. 225.55 కోట్లు మంజూరు చేసినట్లు వివరించారు. అలాగే మచిలీపట్నం నియోజవర్గంలో నాడు నేడు 11 ద్వారా 127 పాఠశాలలను రూ.36.18 కోట్లతో అభివద్ధి చేయడం జరిగిందన్నారు.ఈ సమావేశంలో నియోజకవర్గ వ్యాప్తంగా జరుగుతున్న పలు అభివృద్ధి పనుల వివరాలు అడిగి తెలుసుకొన్నారు. రాష్ట్రంలోనే అతి పెద్దదైన జగనన్న కాలనీ మచిలీపట్నం కరగ్రహారం లో ఉందని ఆ ప్రాంతంలో దాదాపు 300 ఎకరాలు పైగా పొలం కొని ఇళ్ల స్థలాలు లేని15,808 మంది ప్రజలకు ప్లాట్లు అక్కడ ఇచ్చామన్నారు. ఆ స్థలాల్లో మట్టిని లెవెల్ చేసేందుకు రూ.57 కోట్లు, గృహాలు నిర్మించేందుకు 180 కోట్లు వెచ్చించామని, మచిలీపట్నం నియోజవర్గంలో భూ సేకరణ నిమిత్తం 600 కోట్లు, చేపల వేటకు సముద్రంలోకి వెళ్లే మత్స్యకారులు సురక్షితంగా వెళ్లేందుకు గిలకలదిండిలో ఫిషింగ్ హార్బర్ నిర్మాణ నిమిత్తం రూ. 421 కోట్లు, బందరు పోర్టు నిర్మాణం కోసం ఇప్పటివరకు ప్రభుత్వం రూ. 7,250 కోట్లు వెచ్చించనున్నట్లు మంత్రి రోజా తెలిపారు. నాడు నేడు రెండవ ఫేజ్ లో జరుగుతున్న అభివద్ధి పనుల పై జరిగిన సమీక్ష లో రెండవ ఫేజ్ లో ఎన్ని పాఠశాలల్లో పనులు జరుగుతున్నాయి, మొత్తం ఎన్ని కోట్లు అంచనా ఇప్పటి వరకు ఎంత విడుదల అయ్యింది,ఇంకా ఎంత రావాలి అని పంచాయతీ రాజ్ ,విద్య శాఖ అధికారులను ప్రశ్నించగా ఇరు శాఖల అధికారులు సరైన సమాధానం చెప్పలేక పోయారు. దీంతో మంత్రి రోజా వారి పనితీరు పై అసహనం వ్యక్తం చేశారు. అధికారులు ఇంత స్తబ్దతగా ఉంటే అభివద్ధి పనులు ఎలా పూర్తవుతాయని పనులు పూర్తి కాకపోతే మేము ప్రజల వద్దకు వెళ్ళినప్పుడు వారు మమ్మల్ని నిలదీస్తారని కాబట్టి అధికారులు ప్రభుత్వ స్పీడును అందుకొని అభివద్ధి పనులు వేగవంతంగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టర్ పి.రాజాబాబు, జాయింట్ కలెక్టర్ డాక్టర్ అపరాజిత సింగ్ , మచిలీపట్నం నగరపాలక సంస్థ మేయర్ మోకా వెంకటేశ్వరమ్మ, డిప్యూటీ మేయర్ మాడపాటి విజయలక్ష్మి, జిల్లా రెవెన్యూ అధికారి ఎం.వెంకటేశ్వర్లు, ఆర్డీవో ఐ.కిషోర్, డ్వామా, హౌసింగ్ పీడీ జీ.వీ సూర్యనారాయణ, పంచాయతీ రాజ్ ఎస్ఇ విజయకుమారి, ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ సత్యనారాయణ రాజు, మచిలీపట్నం కార్పొరేషన్ కమిషనర్ చంద్రయ్య, తహశీల్దార్ శ్రీవిద్య పాల్గొన్నారు.



రవికాంత్‌పై అక్రమ కేసు ఎత్తివేయకపోతే ఉద్యమం

ప్రజాశక్తి-గుడివాడ : గంజాయి కేసులో అక్రమంగా ఇరికించిన మాజీ కౌన్సిలర్ చోరగుడి రవికాంత్‌పై పెట్టిన కేసును ఎత్తివేయలని లేనిపక్షంలో అన్ని రాజకీయపార్టీలకు చెందిన దళితుల ఐక్యతతో ఉద్యమాన్ని నిర్వహిస్తామని దళిత నాయకులు తంగిరాల మోహనదాసు, దారం కరుణకర్, గద్దం ప్రకాష్‌దాసు, అందుగుల ఏసేబు, వేల్పుల నాగబాబు, కొడమల గంగాధర్, ఇంటూరి గజేంద్ర, మరియబాబు హెచ్చరించారు. బుధవారం స్థానిక పోస్టేఫీసు రోడ్డులో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి కోసం అనేక త్యాగాలు చేసిన వ్యక్తిపైనే నేడు అధికారపార్టీకి చెందిన కొంత మంది నాయకులు గంజాయి కేసు పెట్టించడం దారుణమన్నారు. కుటుంబ తగాదాల కేసులో 7వ తేదీన అరెస్టు చేసిన పోలీసులు, 8న గంజాయి అమ్ముతూ రవికాంత్ పట్టుబడ్డాడని చెప్పడంపై పలు అనుమానాలు వస్తున్నాయన్నారు.

రోడ్ల అభివృద్ధికి రూ.2.75 కోట్లు : వంశీ

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం నియోజకవర్గంలో ఆర్అండ్‌బి రోడ్ల అభివృద్ధికి రూ.2.75 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎమ్మెల్యే డాక్టర్ వల్లభనేని వంశీ మోహన్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గన్నవరం మండలం చిక్కవరం గ్రామం నుండి వయా గోపవరపు గూడెం మీదుగా కొండపావులూరు వెళ్లే తారు రోడ్డు అభివృద్ధికి రూ.2.15 కోట్లు, బాపులపాడు మండలం ఎంఎన్‌కె రోడ్డు నుండి వయా పెరికీడు, ఎస్ఎన్‌పాలెం, వేలేరు వరకు తారు రోడ్డు అభివృద్ధికి రూ.60 లక్షలు మంజూరైనట్లు తెలిపారు. త్వరలో ఈ రోడ్లకు టెండర్లు పిలిచి వెంటనే పనులు చేపడతారని ఎమ్మెల్యే వివరించారు.

అక్రమాలపై నివేదిక కోరిన లోకాయుక్త

ప్రజాశక్తి-ఉయ్యూరు: రాష్ట్రంలోని 400 మంది పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్లపై వచ్చిన అవినీతి ఆరోపణలపై రాష్ట్ర పంచాయతీరాజ్, మరియు గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బి.రాజశేఖర్‌ను నివేదిక కోరుతూ రాష్ట్ర లోకాయుక్త జస్టిస్ పి.లక్ష్మణరెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. రాష్ట్రంలో 2018-19 సంవత్సరంలో జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో మెటీరియల్ కాంపొనెంట్ నిధులతో నిర్మించిన 232 సిమెంట్ రహదారులు, ఇతర పనుల్లో నాణ్యతా లోపాలు ఉన్నట్లుగా గుర్తించిన విజిలెన్స్, ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టర్ జనరల్ 400 మంది పంచాయతీరాజ్శాఖ ఇంజనీర్లపై క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలని రెండు సంవత్సరాల క్రితమే ప్రభుత్వానికి నివేదిక సమర్పించినా ఎటువంటి చర్యలూ తీసుకోలేదు. ఈ క్రమంలో ఉయ్యూరుకు చెందిన సామాజిక కార్యకర్త జంపాన శ్రీనివాసగౌడ్ లోకాయుక్తకు ఫిర్యాదు చేశారు. సెప్టెంబరు 27వ తేదీలోపు పంచాయతీరాజ్ శాఖ ముఖ్యకార్యదర్శి తన నివేదికను లోకాయుక్తకు సమర్పించాల్సి ఉంది.

అమర్నాథ్ కేసులో నిందితులను శిక్షించాలి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: బాపట్ల జిల్లా రేపల్లె నియోజకవర్గం చెరుకుపల్లి మండలంలో అమర్నాథ్ గౌడ్ హత్య కేసులో నిందితులను కఠినంగా శిక్షించాలని పామర్రు నియోజకవర్గ టిడిపి ఇంఛార్జి వర్ల కుమార్‌రాజా డిమాండ్ చేశారు. బుధవారం మండలంలోని కనకవల్లిలో టిడిపి మండల అధ్యక్షులు వీరవనేని శివరామ్ అధ్యక్షతన రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కుమార్‌రాజా మాట్లాడుతూ విచ్చలవిడిగా గంజాయి, కల్తీ మద్యం అమ్మకాలతో రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చారన్నారు. గంజాయి మత్తులో వైసిపి రౌడీ మూకలు చేస్తున్న అరాచకాలకు అమర్నాథ్ బలయ్యాడని తెలిపారు. జగన్ రెడ్డి కాసుల కక్కుర్తితో ప్రజల ప్రాణాలను హరిస్తున్నాడని విమర్శించారు. ఈ ఘటనపై సిఎంగానీ, హోం మంత్రిగానీ స్పందించకపోవడం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి బీసీ ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి వీరంకి వెంకటగురుమూర్తి, వీరంకి పరుశురాం, వీరంకి వరహాలరావు, కనగాల వాసు, ఈడే వాసు, నర్రా అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

21 నుంచి ఇంటింటికీ ఓటర్ల సర్వే



ప్రజాశక్తి-చల్లపల్లి: ఇంటింటి సర్వేతో ఓటర్ల లిస్టులో తప్పులు ఉంటే సరిచేయాలని చల్లపల్లి తహశీల్దార్ కె. గోపాలకష్ణ బి ఎల్ ఓ లకు సూచించారు. మండల పరిధిలోని బిఎల్ఓలకు బుధవారం తహశీల్దార్ కార్యాలయంలో ఇంటింటి సర్వేపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నుండి వచ్చే నెల 21వ తేదీ వరకు ఈ సర్వేను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వివిధ రాజకీయపార్టీలకు చెందిన బూత్ లెవెల్ ప్రతినిధులు సైతం సర్వేను పరిశీలిస్తారని తెలిపారు . సర్వేలో ఎటువంటి తేడా చూపించినా బిఎల్ఓలపై చర్య తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఓటర్ల లిస్టులో ఓటరు పేరు, ఫొటో, ఇంటి నెంబర్ వంటి తప్పులను ఓటర్ల అనుమతితో సరిచేయాలని, మరణించిన వారి పేర్లను నిబంధనల మేరకు తొలగించాలని వివరించారు. ఈ సమావేశంలో సీనియర్ అసిస్టెంట్ ఘంటసాల కృష్ణమోహన్, ఎన్నికల కంప్యూటర్ ఆపరేటర్ ముచ్చు నరసింహ పాల్గొన్నారు.

లబ్ధిదారులకు సర్టిఫికెట్లు పంపిణీ

ప్రజాశక్తి-చల్లపల్లి: మండల పరిధిలోని యార్లగడ్డ సచివాలయంలో బుధవారం జగనన్న సురక్ష పథకం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ చిన్న రాట్నాలు మాట్లాడుతూ జగనన్న సురక్షతో ప్రజలకు ప్రభుత్వ సేవలు ఇంటి ముందుకే వచ్చాయన్నారు. ఈ కార్యక్రమంలో ఈఓఆర్‌డి బూరేపల్లి అశోక్‌కుమార్, డిప్యూటీ తాసిల్దార్ కుమార్, సచివాలయం ప్రత్యేక అధికారి సిహెచ్.బాపనయ్య, గ్రామ సర్పంచ్ యార్లగడ్డ హేమాంజనేయ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


వడ్లమన్నాడులో...

ప్రజాశక్తి-హనుమాన్ జంక్షన్ (గన్నవరం): బాపులపాడు మండలం వీరవల్లి గ్రామంలో 600 మందికి వివిధ రకాల సర్టిఫికెట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాటక అకాడమీ డైరెక్టర్ నక్క గాంధీ, ఎంపీపీ వై నగేష్, జడ్పిటిసి కొమరవల్లి గంగాభవాని, ఎండిఒ కే జగదీశ్వరరావు , వీరవల్లి సర్పంచ్ పిల్ల అనిత తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గన్నవరం: ఉంగుటూరు మండలం తేలప్రోలులో 415 సర్టిఫికెట్లు లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ లామ్ దిబోరా, ఉప సర్పంచ్ వింత ఆదినారాయణరెడ్డి, వైసిపి గ్రామ కన్వీనర్ వింత వాసురెడ్డి, పిఎసిఎస్ బ్యాంక్ అధ్యక్షులు తియ్యగూర రామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వడ్లమన్నాడు గ్రామ సచివాలయం వద్ద 288 ధ్రువపత్రాలను ఉచితంగా అందచేశారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు పెన్నేరు ప్రభాకర రావు, గ్రామ సర్పంచ్ కటికల జ్యోతి, ఎంపిటిసి సభ్యులు మండా దిలీప్ కుమార్,


తేలప్రోలులో...

చినగొన్నూరు సర్పంచ్ కోటప్రోలు శివనాగజయ ప్రసాద్ , గ్రామ ఉప సర్పంచ్ రాంబాబు పాల్గొన్నారు. ప్రజాశక్తి-బంటుమిల్లి: మండలంలోని నాగేశ్వరరావుపేట సచివాలయంలో 294 ధ్రువపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో స్వర్ణభారతి, డిప్యూటీ ఎమ్మార్వో కట్ట రామశివ, ఎంపిపి వెలివల చిన్నబాబు తదితరులు పాల్గొన్నారు. ప్రజాశక్తి-ఉయ్యూరు: జగనన్న సురక్ష పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు 1155 సర్టిఫికెట్లు మంజూరు చేసినట్లు ఉయ్యూరు ఎంపిడీవో విమాదేవి తెలిపారు. మండలంలోని కాటూరు సచివాలయం-2 లో బుధవారం జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మస్తాన్‌రావు, డిఎల్‌డిఒ నాంచారావు, సర్పంచ్ కొడాలి ఆశాజ్యోతి పాల్గొన్నారు.

నష్టపరిహారం అందజేత

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్: తూర్పు నియోజకవర్గంలోని ఏడో డివిజన్‌లో భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం జరిగింది. ఈసందర్భంగా శాసన సభ్యులు గద్దె రామమోహన్ ప్రతి ఇంటికి వెళ్లి చంద్రబాబునాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత అమలు చేసే సంక్షేమ పథకాల గురించి కరపత్రాలను అందచేసి ప్రచారం నిర్వహించారు. ఇటీవల డివిజన్‌లో గ్యాస్ సిలండర్ పేలిన ప్రమాదంలో గాయాల పాలైన ఇంకొల్లు ప్రశాంత్‌ను శాసన సభ్యులు గద్దె రామమోహన్ పరామర్శించారు. వైద్య ఖర్చుల నిమిత్తం రు. 7500లను ప్రశాంత్ కుటుంబ సభ్యులకు తన సొంత డబ్బులను అందచేశారు. ఈసందర్భంగా రామమోహన్ మాట్లాడుతూ గ్యాస్ సిలెండర్ పేలిన సంఘటనపై ఆకంపెనీ యాజమాన్యాలు స్పందించి బాధిత కుటుంబానికి నష్ట పరిహారం అందచేయాలన్నారు. గ్యాస్ సిలెండర్ పేలిన సంఘటనపై నిపుణులు సమావేశమై ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రజలకు తెలియచేయాలన్నారు.



ఆరోపణల్లో నిజం లేదు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఏపీఎస్‌ఆర్టీసీ ప్రభుత్వంలో 2022 సెప్టెంబర్‌లో విలీనం అయినప్పటి నుండి జగ్గయ్యపేట ఆర్టీసీ ఉద్యోగుల జీతాలు, ఇతర అలవెన్స్‌కు సంబంధించి జగ్గయ్యపేట సబ్ ట్రెజరీ నుండి తమ కార్మికులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చెల్లింపులు జరుగుతున్నాయని బుధవారం ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ ఎంప్లాయిస్ యూనియన్, నేషనల్ మజ్దూర్ యూనిటీ అసోసియేషన్, ఆంధ్ర ప్రదేశ్ పబ్లిక్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్మెంట్ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (సిఐటియు) యూనియన్ నాయకులు తెలిపారు. ఇటీవల జగ్గయ్యపేట డిపోకు చెందిన కొంతమంది కార్మికుల జీతాల పేమెంట్ విషయంలో సబ్ ట్రెజరీ ఆఫీస్ ఉద్యోగులకు పైకం ఇచ్చినట్లు ఓ పత్రికలో వచ్చిన కథనం అవాస్తమని తెలిపారు. ఈ ఆరోపణను తాము ఖండిస్తున్నట్లు ఆయా యూనియన్ల నాయకులు కళ్యాణం వెంకట కష్ణారావు, వేముల వెంకట సురేష్, వడ్లమూడి రాంబాబు, గంటా భాస్కరరావు, కె.శ్రీనివాసరావు, జి హనుమంతరావు తెలిపారు.

తెలుగు మహిళల నిరసన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలో బంగారు కొట్ల సెంటర్‌లో గల శ్రీ స్వయంభు విఘ్నేశ్వర స్వామి వారి దేవాల యం వద్ద బుధవారం ప్లకార్డులతో ర్యాలీగా నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సంద ర్భంగా నియోజక వర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి మాట్లాడుతూ తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనిత పై సోషల్ మీడియాలో వైసీపీ పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారం చేయటం నీచమైన పద్ధతని ఆవేదన వ్యక్తం చేశారు. అనితపై అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మేక వెంకటేశ్వర్లు, మాజీ జెడ్పిటిసి అమ్మనబోయిన రాణి, తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నం : కొండపల్లి స్టేషన్ సెంటర్ ఎన్టీఆర్ విగ్రహం వద్ద ప్లకార్డులతో ర్యాలీగా నిరసన కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ మహిళా విభాగం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు వంగలపూడి అనితపై సోషల్ మీడియాలో వైసీపీ పేటీఎం బ్యాచ్ తప్పుడు ప్రచారం చేయటం నీచమైన పద్దతి అన్నారు. వైసిపి అక్రమాలను ప్రశ్నించే వారి వ్యక్తిత్వాన్ని నాశనం చేయటమే వైసిపి పేటియం బ్యాచ్‌కి కూలి పనిగా మారింది. అనితపై అసభ్యకరంగా పోస్టులు పెట్టిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి అని కోరారు.



ధృవీకరణ పత్రాలు అందజేస్తున్న వెలంపల్లి, భాగ్యలక్ష్మి

51, 52 డివిజన్లలో జగనన్న సురక్ష

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక పశ్చిమ నియోజకవర్గంలోని 51, 52వ డివిజ న్‌లలో బుధవారం జగనన్న సురక్ష కార్య క్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో మాజీ మంత్రి, పశ్చిమ నియోజక వర్గ శాసన సభ్యులు వెలంపల్లి శ్రీనివాసరావు ముఖ్య అతిథిగా పాల్గొని అర్హుల కు సంబంధిత ధృవీకరణ పత్రాలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెలంపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ 51వ డివిజన్‌లో 2369 అభ్యర్ధన టోకెన్లకు గానూ 2286 సర్వీసులు అందజేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ 52వ డివిజన్ పార్టీ ఇంఛార్జ్ తంగెళ్ళ రాము, డివిజన్ నాయకులు, కార్యకర్తలు, సచివాలయం కన్వీనర్లు,గృహసారథులు, నగర పాలక సంస్థ, రెవిన్యూ అధికారులు, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

డ్రైనేజీలకు మరమ్మతులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని షేర్ మహమ్మద్ పేట క్రాస్ రోడ్ వద్ద మురుగునీరు నిల్వ ఉండి రోడ్డుపైకి వస్తుండటంతో స్థానిక అధికార పార్టీ నేతలు స్పందించారు. విషయం తెలుసుకున్న షేర్ మహమ్మద్ పేట గ్రామవైసిపి అధ్యక్షులు జొన్న భట్ల సతీష్ శర్మ అవసరమైన మరమ్మత్తు పనులను బుధవారం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించినట్లు తెలియజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిఎంఆర్ సంస్థ ప్రతినిధులతో మాట్లాడి మరో రెండు రోజుల్లో పూర్తిస్థాయిలో సమస్య పరిష్కరించనున్నట్లు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కేడీసీసీ అధ్యక్షులు చలమల శ్రీనివాసరావు, వైసిపి నేతలు చలమల గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ సమరంకు ప్రజాశక్తి అభినందదలు

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : దేశంలోనే అత్యంత ప్రతిష్టాత్మకమైన రెడ్‌క్రాస్ జాతీయ అవార్డును భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదుగా అందుకున్న ప్రముఖ వైద్యులు, ఇండియన్ మెడికల్ అసోషియేషన్ జాతీయ మాజీ అధ్యక్షులు, రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ జి.సమరంకు ప్రజాశక్తి సిబ్బంది అభినందనలు తెలిపారు. నగరంలోని బెంజిసర్కిల్ వద్ద గల వాసవ్య నర్సింగ్ హోమ్‌లో బుధవారం ప్రజాశక్తి జనరల్ మేనేజర్ జి.శివరామకృష్ణ, ఉమ్మడికృష్ణా జిల్లా కన్వీనర్ ఎం.బి.నాథన్, విజయవాడ సిటీ డివిజన్ ఎడివిటి ఇన్చార్జి చుక్కా శ్రీకాంత్, విలేకరులు వి.హెచ్.రాజు, పి.వెంకటేశ్వరరావు ఆయనకు పుష్పగుచ్ఛం అందచేసి అభినందనలు తెలిపారు. రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో పలు సామాజిక, సేవా కార్యక్రమాలను నిర్వహించడంతో పాటు కోవిడ్ సమయంలో వేలాది మందికి వైద్య సేవలు అందించినందుకుగాను బంగారు పతకం అందుకున్నారు.



డాక్టర్ సమరంను శాలువా, బొకేతో అభినందిస్తున్న జిఎం జి.శివరామకృష్ణ తదితరులు

సిపిఎం దృష్టికి పలు సమస్యలు

ప్రజాశక్తి - వీరులపాడు : ఎన్టీఆర్ జిల్లా మండలంలో బుధవారం జుజ్జూరు గ్రామంలో ప్రజా సమస్యలపై అధ్యయన యాత్రలో భాగంగా సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో గ్రామంలో ప్రజలు నివాస ప్రాంతాల్లో ప్రజలు ఎదుర్కొన్న సమస్యలు అడిగి తెలుసుకున్నారు. జుజ్జురు బీసీ కాలనీలో 200 మంది ఇటుక కార్మికులు నివాస ప్రాంతాలు ఏర్పాటు చేసుకుని జీవనం సాగిస్తున్నారు. ప్రతి సంవత్సరం నవంబర్ నుండి మే మొదటి వారం వరకు వివిధ ప్రాంతాల్లో తమ జీవనోపాధి కోసం వలస వెళ్లి ఇటుక మట్టి పనులతో పాటు ఇతర పనుల కోసం పెద్ద ఎత్తున వెళ్తుండేవారు. 30 సంవత్సరాలు క్రితం దేవినేని వెంకటరమణ ఆధ్వర్యంలో 400 మందికి నివాస స్థలాలు ఏర్పాటు చేశారు. అప్పటి నుండి ఇప్పటి వరకు అనేకమంది పాలకులు మారినప్పటికీ బీసీ కాలనీ నివాసుల పరిస్థితి ఏమాత్రం మారలేదు. ఎన్నికల సమయంలో తప్ప నాయకులు తమ కాలనీకి రాటలేదని కనీసం కూరగాయలు రేషన్ ద్విచక్ర వాహనాలు కూడా రాలేని పరిస్థితి ఉందని రోడ్ల పరిస్థితితో పాటు రోడ్డుకిరువైపులా ఇతర మొక్కలు అడవిలాగ పెరగడంతో దోమలు పాములు ఇళ్లల్లోనే సంచరిస్తున్నాయని వాపోయారు. విద్యుత్తు తాగునీరు ఇటువంటి సౌకర్యాలు అందట్లేదని గ్రామానికి చెందిన నాగేంద్రమ్మ అనే మహిళ ఆవేదన వ్యక్తం చేశారు. దళితులు అధికంగా నివసిస్తున్న కాలనీలో ఎటువంటి సిమెంట్ రోడ్డు లేక ప్రజలు అవస్థలు పడుతున్నారని తెలిపారు. ఎస్సీ కాలనీకి అంగన్వాడి సెంటర్ అద్దె భవనంలో ఏర్పాటు చేస్తున్నారు. గ్రామంలో పారిశుద్ధ నిర్వహణ సరిగా లేదు. ఈ సందర్భంగా సిపిఎం యన్టీఆర్ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కోట కళ్యాణ్ మాట్లాడుతూ జుజ్జూరు గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం జగనన్న నివాస పథకం పేదలకు కేటాయించిన భూములు గ్రామానికి దూరంగా కేటాయించారని పేదలు నిర్మించుకోవడానికి ముందుకు రాలేకపోతున్నారని గృహ నిర్మాణ శాఖ తక్షణమే బిల్లులు చెల్లించి ఆదుకోవాలని కోరారు. గ్రామ సచివాలయం కార్యాలయం, రైతు భరోసా ఆరోగ్య కేంద్రాలు మంజూరు చేసినప్పటికీ నిర్మాణం చేపట్టలేదని, తాగునీరు సక్రమంగా అందటం లేదని ఇంటింటికి మంచినీరు అందించాలని డిమాండ్ చేశారు. రంగాపురం చెన్నారావు పాలెం జుజ్జూరు గ్రామాల్లో కిడ్నీ బాధితులకు పెన్షన్ మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి చాట్ల రవి గ్రామ పార్టీ కార్యదర్శి లాల్ అహమ్మద్, నాగరాజు నారాయణ నాగేంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న సిపిఎం నేతలు కోట కళ్యాణ్



రైతులకు శిక్షణ

ప్రజాశక్తి - గంపలగూడెం: స్థానిక రైతు భరోసా కేంద్రంలో బుధవారం రైతులకు జిల్లా వనరుల కేంద్రం ఆధ్వర్యంలో వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ శిక్షణలో వ్యవసాయ అధికారి బి.సత్యవతి పాల్గొని రైతులతో మాట్లాడుతూ నేల యొక్క ఆరోగ్యానికి పలు చర్యలు చేపట్టాలని తెలిపారు. ఆర్గానిక్, కార్బన్ శాతం ఉండాల్సిన మోతాదు విషయమై చెప్పారు. సేంద్రియ పదార్థాలు నేలలో సమపాళ్లలో ఉండుటవలన కలుగు ఉపయోగాలను స్పష్టంగా వివరించారు. సూటి ఎరువులు మరియు కాంప్లెక్స్ ఎరువులు ఎప్పుడు ఎలా వాడాలో రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ కోట పుల్లమ్మ రైతులు పాల్గొన్నారు. అనంతరం పత్తి పంటను పరిశీలించి తగు చర్యలపై వివరించారు.

సహకార బ్యాంకు ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - గంపలగూడెం: స్థానిక సహకార సంఘ కేంద్ర బ్యాంకు ఎదుట ఉద్యోగులు నిరసన తెలిపారు. బుధవారం మధ్యాహ్నం పని విరామ సమయంలో ఈ కార్యక్రమం జరిగింది. తమ సమస్యలను పరిష్కరించాలంటూ గళం ఎత్తారు. ఉద్యోగులకు హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, 2019 తర్వాత నియామకాలు పొందిన ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని తదితరు డిమాండ్లను ఈ సందర్భంలో ఉంచారు. ఈ కార్యక్రమంలో స్థానిక బ్యాంకు ఉద్యోగులు, గ్రామాల్లో ఉన్న సహకార సంఘాల ఉద్యోగులు పాల్గొన్నారు.

నేడు రెండు గ్రామాల్లో జగనన్న సురక్ష

ప్రజాశక్తి - గంపలగూడెం: గురువారం రెండు గ్రామాల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు స్థానిక ఎంపీడీవో వై పి రెడ్డి తెలిపారు. అధికారులు రెండు బందాలుగా వీడి ఈ కార్యక్రమం నిర్వహిస్తారని తెలిపారు. మండలంలోని దుందిరాలపాడు, ఊటుకూరు – 2 సచివాలయం పరిధిలో ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమా నికి సచివాలయ ఉద్యోగులు, వాలంటరీలు విధిగా పాల్గొనాలని ఎంపీడీవో ఆదేశించారు.

'పశ్చిమ'లో మొబైల్ క్యాంటీన్

ప్రజాశక్తి - భవానీపురం : పశ్చిమ నియోజక వర్గంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కేశినేని శివనాథ్ (చిన్ని) సౌజన్యంతో, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఉత్తరాంధ్ర జిల్లాల ఇంఛార్జి బుద్దా వెంకన్న, తెలుగుదేశం పార్టీ బీసీ మైనార్టీ నాయకులు, రాష్ట్ర అధికార ప్రతినిధి నాగుల్ మీరా ఆధ్వర్యంలో కేశినేని ఫౌండేషన్ వారిచే బుధవారం మొబైల్ వాహనం ద్వారా అన్నదానం నిర్వహించారు. 44వ డివిజన్ నాలుగు స్తంభాలు వద్ద చేపట్టిన మొబైల్ అన్నా క్యాంటిన్‌ను వాహనం ద్వారా పేదలకు అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశ పార్టీ నాయకులు ఈగల సాంబ, తదితరులు పాల్గొన్నారు.

ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలి

ప్రజాశక్తి - వత్సవాయి : మునేరులో నిబంధనలకు విరుద్ధంగా జరుగు తున్న ఇసుక అక్రమ రవాణాను అరికట్టాలని డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన వత్సవాయలో తహాశీల్దార్‌కు ఈ విషయమై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా తాతయ్య మాట్లాడు తూ జాతీయ హరిత ట్రిబ్యునల్ నిబంధనలను కాలరాస్తూ మున్నేరులో ఎక్కడపడితే అక్కడ ఇసుక అక్రమ రవాణా జరుగుతోందని తెలిపారు. వత్సవాయి మండలం మీదుగా ఇసుక హైదరాబాదుకు లారీల్లో తరలిపోతుందని దీనిపై ఏ ఒక్క ప్రభుత్వ శాఖ అధికారులు దష్టి సారించడం లేదని అన్నారు. మున్నేరులో జరుగుతున్న అక్రమ తవ్వకాల వల్ల ప్రమాదకర గోతులు ఏర్పడి, ప్రజలు చనిపోతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్లమూడి రాంబాబు, జొన్నలగడ్డ రాధాకష్ణమూర్తి, చిట్టూరి సుభాష్, చిట్టూరి రమేష్, నెల్లూరి శ్రీనివాసరావు, నెల్లూరి నారాయణ, తదితరులు పాల్గొన్నారు.



తహాశీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న తాతయ్య

వర్షం నీటితో మునేరు డ్యామ్



జోరుగా వర్షాలు

ప్రజాశక్తి వత్సవాయి : మండలంలో రెండు రోజుల నుంచి కురుస్తున్న వర్షాలకు రహదారులు లోతట్టు ప్రాంతాలు జలమయమయ్యాయి. ఈ వర్షాలకు పొలాల పనులు ఆగిపోయాయి. పత్తి మొక్కలు చిన్నవిగా ఉండటంతో ఈ వర్షాలకు తేమ శాతం ఎక్కువై చనిపోతాయోనని రైతులు ఆందోళన చెందుతున్నారు. లింగాల మునేరు కింద వరి విత్తనాలు చల్లటానికి రైతుల సన్నద్ధం అవుతున్నారు. పోలంపల్లి మునేరి డ్యామ్‌కు నీరు చేరి ప్రవహిస్తుంది. దీంతో ఇరిగేషన్ అధికారులు వీటిని నిల్వ చేశారు. ఈ డ్యామ్ ద్వారా పోలంపల్లి మున్నేరు కాలువకు నీళ్ల వదలటానికి సన్నద్ధం అవుతున్నారు.



కృతజ్ఞతలు తెలుపుతున్న నాగేశ్వరరావు

తన్నీరు నాగేశ్వరరావు ధన్యవాదాలు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ప్రతిష్టాత్మకమైన కృష్ణా జిల్లా సహకార కేంద్ర బ్యాంకు చైర్మన్‌గా పదవి బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి రెండు సంవత్సరాల కాలం వ్యవధిలో నేటి వరకు 3000 కోట్ల వ్యాపార అభివృద్ధి సాధించేందుకు అవకాశం కల్పించిన వారికి కెడిసిసి బ్యాంక్ చైర్మన్ బి.తన్నీరు నాగేశ్వరరావు కృతజ్ఞతలు తెలిపారు. 10150 కోట్ల టర్నోవర్‌తో 180 సహకార సంఘాలకు నూతన భవనాలు, 9 బ్రాంచ్ బిల్డింగ్‌లు, దేశంలోనే 5వ అతి పెద్ద సహకార బ్యాంకుగా జాతీయస్థాయిలో నిలిచేలా కృషి చేసినట్లు తెలిపారు. ఈ విజయాల్ని సాధించటానికి తనకు అవకాశం కల్పించిన ప్రియతమ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, శాసన సభ్యులు శాసన మండలి సభ్యులు, పార్లమెంటు సభ్యులు, వైసిపి కుటుంబ సభ్యులు, తోడుగా నడిచిన సహకార సంఘాల అధ్యక్షులు, సిబ్బంది, కేడీసీసీ బ్యాంకు పాలక వర్గ సభ్యులు, సిబ్బంది, సీఈఓ శ్యాంమ నోహ ర్‌కి, సీనియర్ ఆఫీసర్స్‌కి, ఖాతా దారులకు, రైతు సోదరులకు కృతజ్ఞతలు తెలి పారు. ఈ పదవి నియామకానికి కృషి చేసిన రాష్ట్ర ప్రభు త్వ విప్, స్థానిక శాసన సభ్యులు సామినేని ఉద యభానుకి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు.



పరమపద ఉత్సవంలో పాల్గొన్న శ్రీరామ్, తదితరులు

పరమపద ఉత్సవం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: సాంప్రదాయంగా తట్టా లక్ష్మీనరసింహచార్యులు పరమపద ఉత్సవం బుధవారం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే జగ్గయ్యపేట టిడిపి ఇన్చార్జి శ్రీరామ్ రాజగోపాల్, మున్సిపల్ చైర్మన్ రాఘవేంద్ర, యువనేత సామినేని ప్రసాద్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. బుధవారం లిటిల్ ఏంజెల్ స్కూల్ సమీపంలో నుండి పలు ఆలయాల భక్త బందం సభ్యులు తట్టా లక్ష్మీనరసింహాచార్యులు కుటుం బ సభ్యులతో కలిసి నగర ఉత్సవంగా ప్రాచీన దేవాలయమైన రంగనాయక స్వామి వారి ఆల యానికి చేరుకొని ఆలయంలో విశేష పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు, మున్సిపల్ కౌన్సిలర్ వట్టెం మనోహర్, పాల్గొన్నారు.

అమరావతిలో ఇళ్లు కట్టి తీరుతాం

- శాసనసభ హామీల కమిటీ చైర్మన్ కైలే అనిల్ కుమార్



ప్రజాశక్తి-కలక్టరేట్ (కృష్ణా) : అమరావతి ప్రాంతంలో ఇళ్లస్థలాలు కేటాయించిన పేదలకు ఎవరు ఎన్ని అడ్డంకులు కల్పించిన ఇల్లు కట్టించే కార్యక్రమంలో రాష్ట్ర ప్రభుత్వం వెనుకంజ వేయదని పామర్రు శాసనసభ్యులు, శాసనసభ హామీల కమిటీ చైర్మన్ కైలే అనిల్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం నగరంలోని రహదారులు భవనాలు అతిధిగహంలో వారు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దళితుల పక్షపాతి అని వారిని అక్కున చేర్చుకుని ప్రోత్సహించి పైకి తేవాలన్నదే వారి అభిమతం అన్నారు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి చేసే ప్రయాణంలో తాము సైనికులుగా వెన్నుదన్నుగా ఉండి పేదలకు ముఖ్యంగా దళితులకు న్యాయం జరిగే విధంగా ముందుకెళతామన్నారు. రాజ ధానిలో అన్ని వర్గాల ప్రజలు ఉండాలనే ఉద్దేశంతోనే అమరావతి ఆర్ - 5 జోన్ లో పేదలందరికీ 50,793 మంది పేదలకు ఇళ్ల పట్టాలు ఇవ్వడం జరిగిందన్నారు. వారందరికీ ఇళ్ల నిర్మాణం చేపట్టాలని ప్రభుత్వం దఢ సంకల్పంతో ఉందని ఇందుకోసం షేర్ వాల్ టెక్నాలజీ వారితో ఒప్పందం కూడా చేసుకున్నామన్నారు. కేంద్ర ప్రభుత్వం నుండి ఇళ్ల నిర్మాణానికి అనుమతి తెచ్చామన్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో అవినీతికి చోటు లేదని సంక్షేమ కార్యక్రమాలు అన్ని అర్హత కలిగిన వారికి మాత్రమే పూర్తిగా నేరుగా వారికే జమ చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ కార్యక్రమాలు ఒకవైపు అభివద్ధి కార్యక్రమాలు మరోవైపు చేపడుతుందన్నారు. రహదారుల నిర్మాణం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధ కనపరుస్తున్నారన్నారు. ఈ సందర్భంగా పాత్రికేయులు 5వేల మంది పాత్రికేయులకు కూడా అమరావతిలో ఇళ్ల స్థలాలు ఇప్పించాలని కోరగా ఈ విషయం ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లి తగిన నిర్ణయం తీసుకుంటామని చెప్పారు. పామర్రు బస్టాండు కొన్ని సంవత్సరాల నుండి పట్టించుకోలేదని ఈ విషయం రాష్ట్ర ముఖ్యమంత్రి దష్టికి తీసుకొని పోగా ఆయన వెంటనే స్పందించారని అక్కడ బస్టాండు చదును చేసి టెండర్లు ప్రక్రియ జరుగుతుందన్నారు.



ఉపాధి కార్మికుల వేతనం పెంచాలి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు : ఉపాధి కూలీలకు పెరిగిన ధరలు కనుగుణంగా వేతనం 500 రూపాయలు పెంచాలని వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు బివి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. మండలంలోని ఉలవపూడి గ్రామంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధి కూలీల పట్ల నిర్లక్ష్య వైఖరి వహిస్తున్నాయని,కేంద్ర ప్రభుత్వం నిధులు తగ్గిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఏమీ మాట్లాడటం లేదని విమర్శించారు.అనంతరం గ్రామ కమిటీ ని ఎన్నుకొన్నారు. గ్రామ అధ్యక్షురాలిగా పామర్తి రాజ్యలక్ష్మి, కార్యదర్శిగా మోదుగుమూడీ కీర్తి, సభ్యులుగా పామర్తి శ్రీరామూర్తి, సూరగని ఆదిలక్ష్మి, డోకిపర్తి రమణమ్మ, డోకిపర్తి సీత తదితరులను ఎన్నుకొన్నారు.కుటుంబానికి 100 పనిదినాలు కాకుండా మనిషికి 100 పనిదినాలు చూపించాలని, ఎఫ్ ఎ కు 26 వేలు జీతం ఇచ్చి పెర్మినెంట్ చెయ్యాలని మేట్ కు 10 వేలు జీతం ఇవ్వాలని తీర్మానాలు ఆమోదించారు.ఈ కార్యక్రమంలో వడ్లమన్నాడు అధ్యక్ష కార్యదర్సులు మాదాసు మురళీకష్ణ,కటికల యాకోబు లు,పామర్తి శ్రీనివాసరావు లు పాల్గొన్నారు

ముమ్మరంగా వరినాట్లు

ప్రజాశక్తి - మొవ్వ : ఖరీఫ్ వరినాట్లు మొవ్వ మండలంలో శరవేగంగా సాగుతున్నాయి. మండలం లో పన్నెండు వేల హెక్టార్ల వ్యవసాయ భూమి ఉండగా ఈ నేలాఖరు నాటికి వరినాట్లు పూర్తికానున్నాయి.వెద పద్ధతిలో షుమారు నాలుగో వంతు భూమిలో రైతులు సాగుచేపట్టగా మిగిలిన రైతులు సాంప్రదాయిక పద్ధతిలో నాట్లు వేస్తున్నారు. స్థానిక కూలీలకు తోడు రేపల్లె ప్రాంతం నుండి కూలీలు వ్యవసాయ పనులకు రావడంతో కూలీల సమస్య లేదని చెప్పవచ్చు. ఆకుమడిలో నారు లాగి ,నాటు పూర్తి చేసేందుకు ఎకరాకు ఐదున్నర వేల రూపాయలు ఖర్చవుతుంది. ప్రస్తుతం నడుస్తున్న కూలీ రేట్లు ఉభయతారకంగా ఉన్నట్లు అటు కూలీలు ఇటు రైతులు సంతప్తి వ్యక్తం చేస్తున్నారు.



'తలుపుల' నియామకంపట్ల హర్షం

ప్రజాశక్తి గూడూరు : కృష్ణాజిల్లా కోపరేటివ్ బ్యాంక్ డైరెక్టర్గా గూడూరు మండలానికి చెందిన తలుపుల వెంకట కృష్ణరావుని నియమించడం పట్ల పెడన మున్సిపల్ చైర్మన్ కటకం నాగకుమారి ప్రసాద్ దంపతులు శాలువా కప్పి సత్కరించారు. గూడూరు మండల ఎంపీపీ సంఘ మధుసూదన్ రావు, జడ్పిటిసి సభ్యులు వేముల సురేష్ రంగబాబు పూలదండ వేసి సత్కరించారు.ఈ సందర్భంగా తలుపుల వెంకట కష్ణారావు మాట్లాడుతూ తనకిచ్చిన పదవిపట్ల హార్షం వ్యక్తం చేస్తూ రైతులకు కావలసిన అన్ని పథకాలు ప్రవేశపెట్టడానికి కృషి చేస్తానన్నారు. అదేవిధంగా రాబోవు రోజుల్లో మరల వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్



అధ్యక్షుడు సంఘ మధుసూదన్ రావు, జడ్పిటిసి సభ్యులు వేముల సురేష్ రంగబాబు, మార్కెట్ డైరెక్టర్ పావురాల ఆంజనేయులు, స్వామి నాయుడు, చిన్న, సాయి , విద్యా కమిటీ చైర్మన్ కొల్లు వాసు పాల్గొన్నారు.

అవనిగడ్డలో అగ్రి టెస్టింగ్ ల్యాబ్ ప్రారంభం



అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ప్రారంభిస్తున్న జయప్రద

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ లోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఏర్పాటు చేసిన డాక్టర్ వైఎస్ఆర్ అగ్రి టెస్టింగ్ ల్యాబ్‌ను ఏడిఏజె జయప్రద బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ కేంద్రంలో అన్ని రకాల ఎరువులు విత్తనాలు నాణ్యతను పరిశీలిస్తామని చెప్పారు. ఎవరైనా రైతులకు వారు వినియోగిస్తున్న విత్తనాలు ఎరువులు నాణ్యతలో అనుమానం వస్తే ఈ ల్యాబ్ కు తీసుకొస్తే వాటిని పరీక్షించి రిపోర్టు ఇవ్వడం జరుగుతుందన్నారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు ఎరువులు అందించాలని సంకల్పంతో రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఈ ల్యాబ్ ను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఏడిఏ జయప్రద సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఏవో శుభహారిక ల్యాబ్ అసిస్టెంట్లు కల్పన హేమంత్ ఆర్.బి.కె సిబ్బంది లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.



పాఠశాలలకు పుస్తకాల సరఫరా

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు సెకండ్ సెమ్‌కు సంబంధించిన టెస్ట్ పుస్తకాలను ఎంఈఓ కార్యాలయం నుండి పాఠశాలకు సరఫరా చేశారు. అక్టోబర్ నెలలో ప్రారంభమయ్యే సెకండ్ సేమ్ కు సంబంధించిన పాఠ్యపుస్తకాల ను మండలంలోని 27 పాఠశాలలకు ప్రత్యేక వాహనాల ద్వారా సరఫరా చేశారు. ఒకటో తరగతి నుండి పదవ తరగతి వరకు ఈ పుస్తకాలను ఈ నెల 22వ తేదీ నుండి విద్యార్థులకు పంపిణీ చేయనున్నట్లు ఎంఈఓ ఎన్ శివశంకరరావు తెలిపారు. ఎంఈఓ-2 అన్నపరెడ్డి పిచ్చయ్య, సిఆర్పిలు ప్రభాకర్, మీనాక్షి, రమ్య, స్వాతి, ఎంఈఓ కార్యాలయం మల్లి పాల్గొన్నారు

ఉపాధ్యాయుడికి సన్మానం

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండల పరిధి కొడాలిలోని ఎంపీపీ స్కూల్‌లో ఎల్.ఎఫ్.ఎల్ హెచ్.ఎంగా 2021నుండి పనిచేసిన డాక్టర్ కైతేపల్లి దాస్ ఇటీవల జరిగిన బదిలీలలో భాగంగా చల్లపల్లి మండలం నారాయణరావు నగర్ ఎంపీపీ స్కూల్కి బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా కొడాలి పాఠశాల విద్య కుటుంబం తరుపున బుధవారం ప్రస్తుత హెడ్మాస్టర్ కొల్లూరి మోహనలత అధ్యక్షతన నూతన వస్త్రములు, శాలువా దండ, బొకే గిఫ్ట్ లతో దాస్‌ను ఘన సత్కరించారు. ఈ కార్యక్రమంలో కొడాలి జడ్పీ హైస్కూల్ ఇంచార్జీ హెచ్.ఎం రవీంద్ర, ఉపాధ్యాయులు శ్రీనివాస్, కోటేశ్వరరావు, విజయకుమార్, మోహన రవళి, కోటయ్య, విద్యా కమిటి చైర్మన్ సంధ్యారాణి, రామ మోహనరావు, శశిధర్, హిందీ టీచర్స్ పాల్గొని దాస్ మాస్టర్ సేవలు కొనియాడారు.



ఉపాధ్యాయుడిని సన్మానిస్తున్న దృశ్యం

12న ఎస్‌సి, ఎస్‌టి గర్జన సభను విజయవంతం చేయాలి

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : రాష్ట్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ఎస్సీ, ఎస్టీ వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ఆగస్ట్ 12న విజయవాడలో ఎస్సీ, ఎస్టీ సంఘాల గర్జన సభ నిర్వహిస్తున్నట్లు మాల మహసభ రాష్ట్ర అధ్యక్షులు మల్లెల వెంకట్రావు తెలిపారు. బుధవారం పట్టణం లో ఓ ప్రైవేట్ హెూటల్ లో నిర్వహించిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆధిపత్య కులాల వారికి మేలు చేసేందుకు అసైన్మెంట్ భూములు 20 సంవత్సారాలు తర్వాత అమ్మోకోవచ్చు అని తీసుకువస్తున్న చట్టంలో కుట్ర ఉందని, ఎస్సీ రాజకీయ నాయకులు దీనిని వ్యతిరేకించాలని పిలుపునిచ్చారు. 1954 నుండి వున్న అసిన్మెంట్ భూములను ప్రభుత్వ స్వాధీనం చేసుకుని అప్పటి భూముల వారసులకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం రద్దు చేసిన 28 ఎస్సీ సంక్షేమ పథకాలు వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. ఎస్సీ , ఎస్టీ విద్యార్థులు ఏ రాష్ట్రంలో చదువుకుంటున్న ఫీజ్ రీంబర్స్మెంట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం కలక్టరేట్ ఎదుట గర్జన సభ గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల ఫ్రాన్సిస్, ఆదిమంద్ర సంఘం అధ్యక్షుడు పొంగులేటి జయరాజు, కొత్తపల్లి ఏడుకొండలు, మందా నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

జనం కోసం జనసేన

ప్రజాశక్తి-అవనిగడ్డ : అవనిగడ్డ మండలంలో జనసేన మండల పార్టీ పట్టణ పార్టీ ఆధ్వర్యంలో విస్తతంగా జనం కోసం జనసేన కార్యక్రమాన్ని నిర్వహించారు. బుధవారం పంచాయతీ పరిధిలోని రామకోటిపురం గ్రామంలో మండల పార్టీ అధ్యక్షులు గుడివాడ శేషుబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ వైఫల్యాలను వివరిస్తూ జనసేన పార్టీని ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షులు భూపతి బాల రేణుకయ్య, ఎంపిటిసి సభ్యులు బొప్పన భాను, మండల పార్టీ ఉపాధ్యక్షులు తుంగల నరేష్, బొప్పన పద్మ్వ, ప్రధాన కార్యదర్శులు కోసూరు అవినాష్, భోగి రెడ్డి నాగేశ్వరరావు, బచ్చు శ్రీహరి తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణ పార్టీ ఆధ్వర్యంలో నాలుగో వార్డ్‌లో పట్టణ పార్టీ అధ్యక్షులు రాజనాల వీరబాబు ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగడుతూ ఈసారి జనసేన పార్టీని ఆదరించాలని పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రి అయ్యేందుకు సహకరించాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ నాయకులు చంద్రబాబు, అన్నపరెడ్డి ఏసుబాబు, తోట శ్రీను, మహిళా కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.



క్లైమెంట్ జేవియర్ దాస్ పోరాటం స్ఫూర్తి దాయకం

- ఐసిఇయు డివిజన్ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్

ప్రజాశక్తి కలక్టరేట్ (కృష్ణా) : సౌత్ సెంట్రల్ జోన్ ఇన్సూరెన్స్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ పూర్వ ప్రధాన కార్యదర్శి, క్లైమెంట్ జేవియర్ దాస్ త్యాగనిరతిని, పోరాటం స్ఫూర్తి దాయకం అని ఐసిఇయు డివిజన్ ప్రధాన కార్యదర్శి కిషోర్ కుమార్ కొనియాడారు. క్లైమెంట్ జేవియర్ దాస్ ద్వితీయ వర్ధంతి సందర్భంగా బుధవారం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఐసిఇయు నాయకులు ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కా??క్లైమెంట్ త్యాగనిరతిని, పోరాట స్ఫూర్తిని గుర్తు చేసుకోవడం జరిగిందని ఐ సి ఇ యు ప్రధాన కార్యదర్శి, జి.కిషోర్ కుమార్ తెలిపారు. అనంతరం మచిలీపట్నంలోని, వృద్ధాశ్రమంలో, బియ్యం, నిత్యావసర సరుకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐసిఇ యు నాయకులు టి.చంద్ర పాల్ పాల్గొన్నారు.

సాంఘిక సంక్షేమ అధికారి ఇంట్లో ఏసిబి సోదాలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలోని బృందావన్ కాలనీలో బుధవారం సోషల్ వెల్ఫేర్ జాయింట్ డైరెక్టర్ ప్రసాద్ ఇంట్లో అవినీతి నిరోధక శాఖ (ఎసిబి) అధికారులు సోదాలు నిర్వహించారు. ఆయన ఇంటితోపాటు ఆయన బంధువుల ఇళ్లలోనూ ఏకకాలంలో ఎసిబి అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఆదాయానికి మించి ఆస్తులు కూడబెట్టినట్లు అందిన సమాచారం మేరకు ప్రసాద్ ఇంట్లో సోదాలు చేపట్టారు. ఈ సోదాల్లో భారీగా ఆస్తులు గుర్తించారు. 1991లో హైదరాబాద్‌లో ఐటిబిపి కానిస్టేబుల్‌గా చేరి ఎస్‌పిఎఫ్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా, ఎస్ఐ, సిఐగా ఉద్యోగోన్నతులు పొందారు. 2007లో ఎపిపిఎస్‌సి ద్వారా గ్రూప్ 1 అధికారిగా ట్రెజరీస్ అండ్ అకౌంట్స్ డిపార్టుమెంట్‌లో ఎటిఒగా చేరారు. గతంలో తెలంగాణా రాష్ట్ర భువనగిరి జిల్లా ఎటిఒగా ట్రెజరీ కార్యాలయంలో అసిస్టెంట్ డైరెక్టర్‌గా పనిచేశారు. కృష్ణాజిల్లా డిఆర్‌డిఎ ప్రాజెక్టు డైరెక్టర్‌గా, విజయవాడ డివిజనల్ ట్రెజరీ అధికారిగా పనిచేశారు. అనంతరం డిప్యూటేషన్‌పై కృష్ణా, ఎస్‌ఎస్‌ఎ ప్రాజెక్టు డైరెక్టర్‌గా పనిచేశారు.

మొదటిపేజీ తరువాయి

అధికారపక్షమే...విపక్షం..!!

కింద చేపట్టిన పాఠశాలల్లో వాచ్మెన్ నియమకానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. గన్నవరం ఎంపిపి అనగాని రవి విద్యారంగ చట్టం అమలు అంశాన్ని ముందుకు తీసుకొచ్చారు. పేదలకు ఉచిత విద్య అందించాలనే లక్ష్యంతో రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన విద్యా హక్కు చట్టం అమలు లోపభూయిష్టంగా ఉందని, ప్రైవేట్ విద్యాసంస్థలు అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నా విద్యాశాఖ అధికారులు ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంపై అసహనం వ్యక్తం చేశారు. ఉమ్మడి కష్ణాజిల్లాలోని ప్రైవేటు పాఠశాలల్లో విద్య హక్కు చట్టం ప్రకారం పేద పిల్లలకు 25 శాతం సీట్లు కేటాయింపు సక్రమంగా అమలు జరగడం లేదన్నారు. ట్యూషన్ ఫీజు పేరుతో ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలు పెద్ద మొత్తంలో ఫీజు వసూళ్లకు పాల్పడుతున్నాయని పలువురు జడ్పీటీసీలు సమావేశంలో ప్రస్తావించారు. దీనిపై కలెక్టర్ పి.రాజాబాబు స్పందిస్తూ జిల్లాలోని ప్రైవేటు పాఠశాలలను తనిఖీ చేస్తామని, పేద పిల్లలకు 25 శాతం సీట్లు అమలు కాని పాఠశాలలను గుర్తించి తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఎన్టీఆర్ జిల్లా జాయింట్ కలెక్టర్ సంపత్ కుమార్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో 25 శాతం సీట్ల అంశాన్ని పేదలకు గ్రామ సచివాలయాల ద్వారా పూర్తిస్థాయిలో అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. ట్యూషన్ పేరిట అధిక ఫీజులు వసూలు చేస్తున్న పాఠశాలలపై సత్వర చర్యలు తీసుకోవాలని జడ్పీచైర్ పర్సన్ ఉప్పాల హారిక ఉమ్మడి కష్ణాజిల్లా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు. పెండింగ్ పత్రాలను పరిశీలించి అమ్మఒడి నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయనున్నట్లు ఎమ్మెల్సీ లక్ష్మణరావు ప్రశ్నకు అధికారులు సమాధానం ఇచ్చారు. ప్లస్ టూ పాఠశాలలకు విద్యార్థులకు సమీప వసతి గృహాల్లో ప్రవేశాలకు అవకాశం కల్పించాలని జడ్పీటీసీలు కోరారు. జిల్లాలో ఉన్న గురుకుల పాఠశాలలో సీట్లు ఖాళీ లేక పేద పిల్లలు విద్యకు దూరమవుతున్నారని, అదనంగా మరో గురుకుల పాఠశాల నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని జి.కొండూరు ఎంపిపి కోరారు. దీనిపై ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపిస్తామని కష్ణాజిల్లా విద్యాశాఖ అధికారి సమాధానం ఇచ్చారు. కలిదిండి మండలం కోరుకొల్లులోని పాఠశాలలో ఐదు వందలకు పైగా విద్యార్థులు ఉన్నారని, అయితే టీచర్లు బదిలీలు చేయించుకుని పట్టణాలకు వెళ్ళిపోతున్నారని, సెలవులు పెట్టుకుని మిగతా టీచర్లు అందుబాటులో ఉండడం లేదని కలిదిండి ఎంపిపి పేర్కొన్నారు. అక్కడి పరిస్థితులను పరిశీలించి ఆగస్టు లోపు ఉపాధ్యాయులను నియామకానికి చర్యలు తీసుకుంటామన్నారు. జడ్పీ కో ఆప్షన్ సభ్యులు అహ్మద్ గౌస్ మాట్లాడుతూ గన్నవరం బాలుర పాఠశాలలో నాడు- నేడు నిధుల దుర్వినియోగం జరిగిందన్నారు. విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇచ్చినా స్పందించడం లేదన్నారు. కాల్వల్లో తూడు కాడ, గుర్రపు డెక్క తొలగించకపోవడం వల్ల వర్షాలు వస్తే పొలాలు మునిగిపోయి రైతులు నష్టపోతున్నారని సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. తోట్లవల్లూరు మండలంలో కాల్వలకు గండి పడి పొలాలు ముంపుకు గురయ్యాయని పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్‌కుమార్ తెలిపారు. కాల్వల మరమ్మతులకు టెండర్లు కోడ్ చేసి వర్కులు చేయని కాంట్రాక్టర్‌లపై చర్యలు తీసుకోవాలని అవనిగడ్డ ఎమ్మెల్యే సింహాద్రి రమేష్‌బాబు అధికారులకు సూచించారు. వైద్యం, జగనన్న ఇళ్ల నిర్మాణాలు, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులు, పంచాయతీరాజ్ వంటి విభాగాలపై చర్చించారు. అవనిగడ్డ, కైకలూరు, నూజివీడు ఎమ్మెల్యేలు సింహాద్రి రమేష్‌బాబు, దూలం నాగేశ్వరరావు, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్లు గరికిపాటి శ్రీదేవి, జీ. కష్ణంరాజు, జడ్పీ సీఇవో వీర్ల జ్యోతిబాసు పలుశాఖల అధికారులు పాల్గొన్నారు.

సిసిఆర్‌సిలు, బ్యాంకు రుణాల్లో... కౌలు రైతులకు అన్యాయం

పంపిణీ చేశారని చెప్పారు. ఎన్‌టిఆర్ జిల్లాలో 40,515 లక్ష్యంగా పెట్టుకుని 10,261 సిసిఆర్‌సిలు మాత్రమే ఇచ్చారని పేర్కొన్నారు. మొత్తం రూ.4,400 కోట్ల మేర పంట రుణాలు ఇవ్వాలని బ్యాంకర్లు లక్ష్యంగా పెట్టుకుంటే కౌలు రైతులకు కృష్ణా జిల్లాలో రూ.40 కోట్లు, ఎన్‌టిఆర్ జిల్లాలో రూ.10 కోట్లు మాత్రమే ఇచ్చారన్నారు. ఈ ఏడాదైనా కౌలు రైతులకు బ్యాంకు రుణాలు మంజూరు చేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఎస్‌బిఐలో కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయడం లేదని, ఈ ఏడాది ఆ బ్యాంకు నుంచి కూడా కౌలు రైతులకు రుణాలు మంజూరు చేయించాలని లీడ్ బ్యాంకు మేనేజర్‌కు సూచించారు. మామిడికి తెగుళ్ల సోకి దెబ్బతిన్నా.. రైతులకు నష్టపరిహారం అందలేదన్నారు. మామిడి తోటలకు ఈ ఏడాది తెగుళ్ల ఆశించడంతో దిగుబడులు తగ్గిపోయాయని, ఈ పంటలో దిగుబడులకు సంబంధించి 2008 తర్వాత నష్టపరిహారం ఇవ్వడం లేదని ఉద్యానవనశాఖ అధికారులు చెప్పారు. గాలులకు చెట్లు దెబ్బతిన్న సందర్భాల్లోనే పరిహారం వస్తోందన్నారు.

విద్యా హక్కు చట్టం సరిగా అమలు కావడంలేదు

విద్యారంగ అంశాలపై జరిగిన చర్చలో ఎంఎల్‌సి లక్ష్మణరావు మాట్లాడుతూ 700 మంది విద్యార్థులున్న పాఠశాలల్లో నాన్ టీచింగ్ స్టాఫ్ లేరని, 200 మంది విద్యార్థులున్న పాఠశాలల్లో ఇద్దరు ముగ్గురు నాన్ టీచింగ్ స్టాఫ్ ఉన్నారని, రేషనలైజేషన్‌కు అవకాశం లేకుంటే డిప్యూటేషన్‌పై నాన్ టీచింగ్ స్టాఫ్‌ను పాఠశాలలకు కేటాయించాలని కోరారు. విద్యాహక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకున్న చాలా మంది పేద విద్యార్థులకు కార్పొరేట్ స్కూళ్లలో సీట్లు కేటాయించడం లేదన్నారు. ఢిల్లీ పబ్లిక్ స్కూల్, భాష్యం వంటి స్కూళ్లలో ఎందరు పేద విద్యార్థులకు సీట్లు కేటాయించారో విద్యాశాఖాధికారులు చెప్పాలన్నారు. విజయవాడలో అనేక ప్రయివేటు పాఠశాలలు కేటాయింపులు చేయలేదన్నారు. కృష్ణాలో 70 మందికి, ఎన్‌టిఆర్ జిల్లాలో 335 మందికి మాత్రమే సీట్లు కేటాయించారని చెప్పారు. మొత్తం సీట్లలో 25 శాతం కేటాయించాల్సి ఉందని, ప్రయివేటు పాఠశాలల్లో అడ్మిషన్లకు, విద్యాహక్కు చట్టంలో పేద విద్యార్థులకు ఇచ్చిన సీట్లకు పొంతన లేదని ఎంఎల్‌సి ఆందోళన వ్యక్తం చేశారు.

సిఎంఒ, సిఎస్ కార్యాలయాల వద్ద నిరసనకు తీర్మానించండి

జడ్‌పిటిసిలతో కలిసి సిఎంఒ, చీఫ్ సెక్రటరీ కార్యాలయాల ముందు నిరసనకు కూర్చుంటామని జడ్‌పిలో తీర్మానించాలి, ఆ తీర్మాన ప్రతిని ఏలూరు కలెక్టర్‌కు పంపాలి" అని మాజీ మంత్రి, మచిలీపట్నం ఎంఎల్‌ఎ పేర్ని వెంకట్రామయ్య (నాని) చేసిన తీవ్ర వ్యాఖ్యలు దుమారం రేపాయి. మచిలీపట్నం జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాలులో బుధవారం జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక అధ్యక్షతన ఉమ్మడి కృష్ణాజిల్లా పరిషత్ సమావేశం జరిగింది. తొలుత విద్యారంగ సమస్యలపై సమావేశంలో చర్చించారు. కృష్ణాజిల్లా పునర్విభజన అనంతరం ఏలూరు జిల్లాలో విలీనమైన నూజివీడు, కైకలూరు అసెంబ్లీ నియోజకవర్గాలకు చెందిన ఎంఎల్‌ఎలు, జడ్‌పిటిసిలు పలు అంశాలను సమావేశంలో ప్రస్తావించారు. ఏలూరు జిల్లా కలెక్టర్‌తో పాటు ఆ జిల్లా విద్యాశాఖాధికారి ఈ సమావేశానికి రాకపోతే తాము వచ్చినా ఏం ప్రయోజనం ఉంటుందని ఆయా నియోజకవర్గాల పరిధిలోని జడ్‌పిటిసి ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈనేపథ్యంలో మాజీ మంత్రి, మచిలీపట్నం ఎంఎల్‌ఎ పేర్ని వెంకట్రామయ్య (నాని) జోక్యం చేసుకుని ఏలూరు కలెక్టర్, ఆ జిల్లా అధికారుల తీరుపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. నూజివీడు ఎంఎల్‌ఎ మేకా ప్రతాప్ అప్పారావు మాట్లాడుతూ తమ జిల్లాకు చెందిన కలెక్టర్, అధికారులు రాకుంటే సమస్యలు ఎకవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. అధికారుల తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. పిడిఎఫ్ ఎంఎల్‌సి కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ రాజ్యాంగబద్ధంగా ఏర్పడిన స్థానిక సంస్థల హక్కులను పరిరక్షించాల్సిన బాధ్యత ఉన్నతాధికారులపై ఉంటుందన్నారు. జిల్లాల విభజన నేపథ్యంలో ఏలూరు జిల్లాలో విలీనమైన మండలాలకు సంబంధించి సభ్యులు అడిగే ప్రశ్నలకు సమాధానం లభించకుంటే రాజ్యాంగ సంస్థలకు విలువ లేకుండా పోతుందన్నారు. దీనిపై జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఉప్పాల హారిక మాట్లాడుతూ కలెక్టరు, జిల్లా అధికారుల గైర్హాజరుపై ప్రభుత్వానికి, సంబంధిత జిల్లా కలెక్టర్‌కు లేఖ రాస్తామని చెప్పారు. ఇకపై జడ్‌పి సర్వసభ్య సమావేశాలకు ఉన్నతాధికారులంతా వచ్చేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు.

4.03 లక్షల గృహాల్లో సర్వే పూర్తి

క్యాంపులను పూర్తి చేశామన్నారు. జిల్లాలో 5,34,897 గృహాలకుగాను 4,02,986 గృహాల సర్వే పూర్తి చేశామన్నారు. వాలంటీర్ల యాప్‌లో 2,65,789 అవసరమైన సేవలను నమోదు చేసి 2,66,987 టోకెన్లకు జారీచేశామన్నారు. క్యాంపుల ద్వారా 2,32,401 వివిధ రకాల సర్టిఫికేట్లను అందజేశామన్నారు. వీటిలో ఎక్కువగా 97,154 ఇంటిగ్రేటెడ్, 89,206 ఆదాయ, 10,177 ఆర్ఓఆర్1బి, 10,105 రీఎస్యూరెన్స్ ఇంటిగ్రేటెడ్ (పున:ప్రచురణ), 8,272 కంప్యూటరైజడ్ అడంగల్, 6,844 రీఎస్యూరెన్స్ ఆదాయ సర్టిఫికెట్లు, 6,378 ఆధార్‌తో మొబైల్ నెంబర్ అనుసంధానం, 2,023 ఆధార్‌కు చిరునామ సర్టిఫికెట్లు జారీ చేసినట్లు చెప్పారు. ఈనెలాఖరు వరకు నిర్వహించే జగనన్న సురక్ష క్యాంపుల్లో అవసరమైన సర్టిఫికేట్లను పొందవచ్చని కలెక్టర్ డిల్లీరావు అన్నారు.

పవన్ కళ్యాణ్ ఓ దళారీ : మంత్రి రోజా ఫైర్

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : ప్రధాని మోడీ, చంద్రబాబు మధ్య పవన్ కళ్యాణ్ ఓ దళారీగా మారారని మంత్రి ఆర్‌కె రోజా విమర్శించారు. బుధవారం మచిలీపట్నం జిల్లా పరిషత్తులో నిర్వహించిన నియోజకవర్గ సమీక్షా సమావేశం అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ పవన్ కళ్యాణ్ ఢిల్లీ పర్యటనపై విమర్శలు గుప్పించారు. నీతి అయోగ్ సమావేశంపై మీడియా ప్రశ్నిస్తే తనకు అనుభవం లేదని చెప్పడం సిగ్గు చేటన్నారు. ఇలాంటి అనుభవంలేని వ్యక్తి సీఎం కావాలని చూస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో తానే దళపతిననే పవన్ కళ్యాణ్ ఢిల్లీలో మాత్రం చంద్రబాబుకు దళారీగా మారారని ఎద్దేవా చేశారు. సీఎం పదవంటే పెళ్లి కొడుకు వేషం కాదన్న విషయం పవన్ కళ్యాణ్ తెలుసుకోవాలన్నారు.

అభివృద్ధి, సంక్షేమ రెండు కళ్లు : మంత్రి వనిత

ప్రజాశక్తి - విజయవాడ : అభివద్ధి, సంక్షేమం రెండు కళ్లుగా రాష్ట్రం ముందుకు సాగుతోందని రాష్ట్ర హోం, విపత్తు నిర్వహణ శాఖ మంత్రి, ఎన్‌టిఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి తానేటి వనిత అన్నారు. విజయవాడ సెంట్రల్ నియోజకవర్గ పరిధిలో 14, 15 ఆర్థిక సంఘాల నుండి ఎయిర్ పొల్యూషన్ గ్రాంటు కింద మంజూరైన రూ.7 కోట్ల నిధులతో పూర్తి చేసిన పలు అభివద్ధి పనులకు బుధవారం ఆమె ప్రారంభోత్సవం చేశారు. ఈసందర్భంగా మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ పట్టణాల్లో ప్రతి 30 వేల జనాభాకు ఒక ఆరోగ్య కేంద్రాన్ని ఏర్పాటు చేసి 64 వైద్య పరీక్షలు, 172 రకాల మందులను అందుబాటులో ఉంచుతున్నామన్నారు. సెంట్రల్ ఎంఎల్‌ఎ మల్లాది విష్ణు మాట్లాడుతూ తన నియోజకవర్గంలో ఎన్నడూలేని విధంగా అభివద్ధి పనులను చేపట్టినట్లు తెలిపారు. విఎంసి కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ మాట్లాడుతూ నియోజకవర్గంలో 703.78 లక్షలతో అభివద్ధి పనులు చేపట్టినట్లు తెలిపారు. 32వ డివిజన్ లోటస్ ల్యాండ్ మార్క్ సెక్టార్-1లో రూ.152.00 లక్షల 14 వ ఆర్థిక సంఘం నిధులతో రోడ్డు నంబర్ 2, 7, 8, 9, 11, 12లకు సిసి రోడ్లను, 30 వ డివిజన్ దేవీనగర్లో రూ.105.15 లక్షల ఎన్‌యుహెచ్‌ఎం అండ్ ఎపిహెచ్‌ఎస్ఎస్‌పి, నగరపాలక సంస్థ సాధారణ నిధులతో వైఎస్‌ఆర్ పట్టణ ఆరోగ్య కేంద్రం నిర్మాణం, 61వ డివిజన్ పాయకాపురం చెరువు చుట్టూ రూ.371.63 లక్షల 14, 15 వ ఆర్థిక సంఘాల నిధులు, విఎంసి సాధారణ నిధులతో వైఎస్‌ఆర్ పార్కుగా, రాజీవ్‌నగర్‌లోని పార్క్ (ఉడా కాలనీ, 6వ రోడ్డు)లో రూ.75 లక్షల 15 వ ఆర్థిక సంఘం నిధులతో ఓపెన్ సైట్ అభివద్ధి పనులను ప్రారంభించినట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో ఇంకా పశ్చిమ ఎంఎల్‌ఎ వెలంపల్లి శ్రీనివాసరావు, నగర మేయర్ రాయన భాగ్యలక్ష్మి, డిప్యూటీ మేయర్లు బెల్లందుర్గ, అవుతు శ్రీ శైలజారెడ్డి, విఎంసి అదనపు కమిషనర్ (ప్రాజెక్ట్స్) కె.వి సత్యవతి, చీఫ్ ఇంజనీర్ ఎం.ప్రభాకరరావు, ఇఇ వి.శ్రీనివాస్, పలువురు కార్పొరేటర్లు పాల్గొన్నారు. అనంతరం 63వ డివిజన్ 273, 276 సచివాలయాల పరిధిలో బుధవారం నిర్వహించిన జగనన్న సురక్ష శిబిరాల్లో జిల్లా ఇన్చార్జి మంత్రి తానేటి వనిత తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ఎదగాలి : మంత్రి నాగార్జున

ప్రజాశక్తి - అవనిగడ్డ : అంబేద్కర్ ఆశయ స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ ఎదగాలని సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున సూచించారు. మండల పరిధిలోని పులిగడ్డ శివారు రేగులంక గ్రామంలో అంబేద్కర్ సంఘం ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని బుధవారం ఆయన ఎపి ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్, పామర్రు ఎమ్మెల్యే కైలే అనిల్ కుమార్, అవనిగడ్డ ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్ బాబుతో కలిసి ప్రారంభించారు ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ దళితులు ఒకరిపై ఆధారపడకుండా ఇతర సామాజిక వర్గాలతో పోటీగా ఎదగాలని అంబేద్కర్ కోరుకున్నారన్నారు. అంబేద్కర్ విధానాల్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆచరిస్తున్నారని తెలిపారు. అవమానాలు, చీత్కారాలు ఎదుర్కొన్న అంబేద్కర్ చదువు ద్వారా గొప్ప ప్రపంచ మేధావిగా ఎదిగారన్నారు దేశంలో ఎన్ని కులమతాలు, జాతులు ఉన్నప్పటికీ శాంతియుతంగా జీవనం సాగించడానికి అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఉపకరిస్తుందన్నారు. ఆసాములు, ధనవంతుల పక్షాన చంద్రబాబు నాయుడు నిలవగా, 31 లక్షల మంది పేదలకు ఇళ్ల స్థలాలు ఇచ్చి సీఎం జగన్మోహన్ రెడ్డి పేదల పక్షపాతిగా నిరూపించుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్‌సి కార్పొరేషన్ చైర్మన్, పామర్రు ఎంఎల్‌ఎ కైలే అనిల్ కుమార్, అవనిగడ్డ ఎంఎల్‌ఎ సింహాద్రి రమేష్ బాబు, గ్రామ మాజీ సర్పంచ్ దాసి హాజీ బాబు, ఎపి రైతు విభాగం జోనల్ ఇన్చార్జి కడవకొల్లు నరసింహారావు, ఎంపిపి తుంగల సుమతి దేవి, జడ్‌పిటిసి చింతలపూడి లక్ష్మీనారాయణ, నియోజకవర్గ యువ నేత సింహాద్రి వికాస్, గ్రామ సర్పంచ్ దాసరి విజయకుమార్, డిఎస్‌పి మురళీధర్, వైస్ ఎంపిపిలు పులిగడ్డ పిచ్చేశ్వరరావు, దిడ్ల వెంకటేశ్వరరావు, పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి సింహాద్రి వెంకటేశ్వరరావు, పార్టీ మండల కన్వీనర్ రేపల్లె శ్రీనివాసరావు, మాజీ సర్పంచ్ నలుకుర్తి పధ్వి రాజు, అంబేద్కర్ పూలే సమతా చైతన్య వేదిక కన్వీనర్ దాసి సీతారామరాజు పాల్గొన్నారు.

రక్తాదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయండి

ప్రజాశక్తి-గుడివాడ : రక్తదానం చేసి మరొకరికి ప్రాణదానం చేయడం ఎంతో గొప్ప విషయమని జనసేన నాయకుడు మాచర్ల రామకృష్ణ(ఆర్.కె) అన్నారు. బుధవారం స్థానిక గుడివాడ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో తట్టివర్రు గ్రామానికి చెందిన శైలజకు ఓ నెగిటివ్ రక్తం అవసరం కావడంతో జనసేన నాయకుడు ఆర్కె అధ్వర్యంలో జనసేన సభ్యుడు సునీల్‌కుమార్ రక్తదానం చేశారు. ఈ జనసేన నాయకులు డాక్టర్ ఆర్.కె మాట్లాడుతూ మనకి తల్లి జన్మనిస్తే రక్తదాత పునర్జన్మ ఇస్తారన్నారు.

శ్రీకాకుళేశ్వరస్వామిని దర్శించుకున్న వ్యవసాయ మిషన్ వైస్‌చైర్మన్

ప్రజాశక్తి-ఘంటసాల : ఘంటసాల మండలం శ్రీకాకుళం గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీకాకుళేశ్వర స్వామి వారి దేవస్థానం (ఆంధ్ర మహావిష్ణు) స్వామిని వ్యవసాయ మిషన్ వైస్ చైర్మన్ ఎంవిఎస్ నాగిరెడ్డి బుధవారం దర్శించుకున్నారు. ఆలయానికి విచ్చేసిన నాగిరెడ్డిని ఆలయ సహాయ కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావు స్వాగతం పలుకగా స్వామి వారిని దర్శించుకున్నారు. ఆలయ పండితులు ప్రత్యేక పూజలు చేశారు. నాగిరెడ్డిని ఆలయ సహాయ కమీషనర్ నల్లం సూర్య చక్రధరరావు ఆలయ మర్యాదలతో సత్కరించారు. అనంతరం శ్రీకాకుళం గ్రామ వైసిపి నాయకులు నాగిరెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి దుస్సాల్వాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో తెలుగు రావులపాలెం గ్రామ సర్పంచ్ రాచూరి ప్రసాద్ బాబు, మల్లికార్జున దేవస్థానం చైర్మన్ రావూరి శ్రీనివాసరావు, మండల బీసీ నాయకులు డొక్కు అర్జునరావు, చిట్టూరి రమేష్, తుంగల ముసలయ్య, తిరుమలశెట్టి సీతా రాంబాబు పాల్గొన్నారు.

వైసిపి మండలాధ్యక్షుడి ప్రమాణ స్వీకారం

ప్రజాశక్తి-గూడూరు : గూడూరు మండల వైఎస్సార్ సీపీ అధ్యక్షుడుగా మహాలక్ష్మీ నాయుడు (పెదబాబు) మంగళవారం స్థానిక వైఎస్సార్ పార్టీ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేశారు. మల్లవోలు గ్రామం నుంచి బైకు ర్యాలీగా బయలుదేరి గూడూరు మండల ఆఫీసుకు చేరుకున్నారు తదనంతరం ప్రమాణ స్వీకారం మహోత్సవం జరిగింది. ఈ సందర్భంగా పెదబాబు మట్లాడుతూ గహనిర్మాణ శాఖ మంత్రి జోగి రమేష్ తనకు అప్పజెప్పిన పదవికి ఎటువంటి అవరోధాలు కలగకుండా చూస్తానని రాబోవు రోజుల్లో మరల వైఎస్ జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రి చేసేందుకు అందరూ కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షుడు సంఘ మధుసూదన్ రావు, జెడ్పిటీసి సభ్యులు వేముల సురేష్ రంగబాబు, మార్కెట్ డైరెక్టర్ పావురాల ఆంజనేయులు పాల్గొన్నారు.

కృష్ణాపురంలో 'జగనన్న సురక్ష'

ప్రజాశక్తి-పమిడిముక్కల : జగనన్న సురక్ష ద్వారా 11 రకాల సేవలు అందిస్తున్నట్లు తహసీల్దార్ రాజలక్ష్మి అన్నారు. బుధవారం పమిడిముక్కల మండలంలోని కష్ణాపురం సచివాలయం వద్ద జగనన్న సురక్ష కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వీరంకి బలుసులమ్మ, పమిడిముక్కల మండల ఉపాధ్యక్షులు గంజాల సీతారామయ్య, కొడమంచిలి మహేష్, సచివాలయం కన్వీనర్ జగన్, వైయస్సార్ పార్టీ ఎన్నార్ల కూచిభట్ల పాల్గొన్నారు

సమస్యలు పరిష్కరించాలని సహకార సిబ్బంది నిరసన



నిరసన తెలియజేస్తున్న ఉద్యోగులు

ప్రజాశక్తి-గన్నవరం : సహకార సంఘాల సిబ్బంది న్యాయ బద్ధమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. ఆంధ్ర, తెలంగాణ బ్యాంక్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ పిలుపు మేరకు సహకార సంఘాల సిబ్బంది చేస్తున్న ఆందోళనకు మద్దతుగా స్థానిక కేడీసీసీ బ్యాంక్ బ్రాంచ్ వద్ద బుధవారం మధ్యాహ్న బోజన విరామ సమయంలో నిరసన తెలియజేశారు. బ్రాంచ్ మేనేజర్ ఎంవి. ప్రశాంత్, సూపర్ వైజర్ ఎస్వివి. నాగేశ్వరరావు, పీఏసీఎస్ ఉద్యోగుల సంఘం జిల్లా నాయకులు కొండపల్లి బాలాజీ మాట్లాడుతూ.... హెచ్ ఆర్ పాలసీ వెంటనే అమలు చేయాలని కోరారు. వేతన సవరణ జరిగిన తర్వాత మాత్రమే బదిలీలు చేయాలన్నారు. సంఘాల్లో 50 శాతం ప్రైవేట్ వ్యక్తుల భాగస్వామ్యం విరమించాలని డిమాండ్ చేశారు.జి.ఓ నెం 36 వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా వయో పరిమితి 60 ఏళ్ల నుండి 62 ఏళ్లకు పెంచాలని కోరారు. 2019 తర్వాత నియమించిన సిబ్బందిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో కేడీసీసీ బ్యాంక్ ఉద్యోగులు, సహకార సంఘాల సిబ్బంది పాల్గొన్నారు.

శ్మశానవాటికకు స్థలం కేటాయించాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల : పమిడిముక్కల మండలంలోని కష్టాపురంకు చెందిన బాబూ జగజ్జీవన్ రామ్ పల్లె వాసులకు శ్మశానవాటికకు స్థలం కేటాయించాలని సామాజిక కార్యకర్త జంపాల శ్రీనివాస్ గౌడ్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన బలూరు-కూచిపూడి రోడ్డు పక్కన ఉన్న శ్మశానవాటికను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శ్మశానవాటిక లేకపోవడం వల్ల రోడ్డు పక్కన పూడ్చిపెడుతున్నారన్నారు. వెంటనే వీరికి శ్మశానవాటిక స్థలం కేటాయించాలని కోరారు. దీనిగురించి తాను స్పందన, లోకాయుక్తాలో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.



రైలు కింద పడి వృద్ధుడు ఆత్మహత్యాయత్నం

ప్రజాశక్తి-గన్నవరం : గన్నవరం రైల్వే స్టేషన్ పట్టాలు పై ఓ వద్దుడు ఆత్మహత్యాయత్నం చేసిన సంఘటన బుధవారం జరిగింది. ప్రత్యక్ష సాక్షులు కథనం ప్రకారం.. వద్దుడు రైలు పట్టాలపై ఉండటంతో గమనించిన గూడ్స్ రైలు పైలెట్ అతన్ని కాపాడేందుకు రైలు ఆపి వృద్ధుని గన్నవరం రైల్వే స్టేషన్ సిబ్బందికి అప్పగించాడు. రైల్వే సిబ్బంది ఆ వృద్ధుదిని బి.కే.ఆర్ వృద్ధాశ్రమంలో అప్పగించాడు. వృద్ధుడు వివరాలు అడిగితే నూజివీడు గ్రామానికి చెందిన విజయ భాస్కర్(70) గా తెలిపాడు. విజయ భాస్కర్‌ను 19 క్రితం భార్య ,పిల్లలు వదిలి వెళ్ళిపోయారు. తనకి అన్నం పెట్టే దిక్కు ఎవరు లేకా అసహనానికి గురై చనిపోవాలని అను కున్నట్లు తెలిపారు. తన కూతురు చింతలచెరువు సుజినికి సమాచారం తెలియజేయాలని భాస్కర్ కోరు తున్నాడు.

పుట్టినరోజు వేడుకలు

ప్రజాశక్తి పెదపారుపూడి : తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షుడు చలసాని రమేష్ చౌదరి (వంటి) పుట్టినరోజును పురస్కరించుకొని మండలంలోని ఆయా గ్రామాలలో టిడిపి కార్యకర్తలు పుట్టినరోజు కేకులను కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి, శుభాకాంక్షలు బుధవారం తెలియజేశారు. వెంట్రప్రగడ టిడిపి కార్యాలయంలో ఆ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి మసి ముక్కు రాంబాబు, పార్లమెంట్ నియోజకవర్గ బీసీ విభాగం నాయకుడు దానబోయిన వెంకటనారాయణ, గొరిపర్తి రవికుమార్ ,న్యాయవాది పార్లమెంటు నియోజకవర్గ ఎస్సీ విభాగం నాయకుడు కలపాల కిషోర్, నాగ దేశివిజయ ప్రకాష్ , చెరుకూరి విజయ్ కుమార్ సజ్జ శివకుమార్ సత్త వాణి చంటి పుట్టినరోజు కేకును కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు.

ఉయ్యూరులో 'గడప గడపకూ మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-ఉయ్యూరు : నూటికి నూరుశాతం ఎన్నికల హామీలను నెరవేర్చిన ఘనత వైసిపి ప్రభుత్వందేనని పెనమలూరు నియోజకవర్గ శాసనసభ్యులు కొలుసు పార్థసారథి అన్నారు. ఉయ్యూరు నగర పంచాయతీ పరిధిలో గడపగడపకు మన ప్రభుత్వం స్థానిక 17వ వార్డులో బుధవారం జరిగింది. ఉదయం నుంచి ప్రారంభమైన పాదయాత్రలో అధికారులు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు స్థానిక ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. దేశ చరిత్రలోనే ఏ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నూటికి నూరు శాతం అమలు చేసిన దాఖలు లేవన్నారు. గత పాలకుల నిర్వాహకంతో రాష్ట్రం అప్పుల ఊబిలో కూరుకుపోయింది అని ఆరోపించారు. ఈ క్రమంలో మొక్కవోని దీక్షతో ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సంక్షేమ పథకాల అమలే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పాలన రాష్ట్రంలో కొనసాగుతుందన్నారు. ముందుగా గడపగడపకూ వెళ్లి స్థానికంగా ప్రజలు ఎదుర్కొం టున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఉయ్యూరు నగర పంచాయతీ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ (నాని), కమిషనర్ పి వెంకటేశ్వరరావు, వైస్ చైర్మన్ సోలే సురేష్ బాబు, అర్జునిషా, ఒకటో వార్డు కౌన్సిలర్ గుంజ సుధాకర్ బాబు మూడో వార్డు కౌన్సిలర్ తెనాలి పద్మ, 17వ వార్డు కౌన్సిలర్ రాజులపాటి చిన్ని, ఆప్షన్స్ సభ్యులు షేక్ ఖలీల్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ అబుల్ కలాం, వైసిపి కష్ణా జిల్లా ప్రధాన కార్యదర్శి రాజులపాటి రామచంద్రరావు పాల్గొన్నారు.

23న 'చలో విజయవాడ' పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి కలక్టరేట్ (కష్ణా) : అన్ని ప్రభుత్వ శాఖలలో రాజ్యాంగ బద్ధంగా పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని రాష్ట్ర ఎస్సీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు దుంగా ప్రదీప్ కుమార్ డిమాండ్ చేశారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఈ నెల 23 న తలపెట్టిన చలో విజయవాడ పోస్టర్ ను బుధవారం కలెక్టరేట్ వద్ద ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2001 సంవత్సరంలో చేసిన 85 వ రాజ్యాంగ సవరణను అనుసరించి ఎస్సీ ,ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలని కోరారు. అలాగే పూర్తి అదనపు బాధ్యత (ఎఫ్ ఏ సి)లలో కూడా రిజర్వేషన్లు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఈ నెల 23 న చేపట్టిన చలో విజయవాడ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘ నాయకులు శ్రీకాంత్, శాలేం రాజు, ప్రసాద్ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు మల్లెల వెంకట్రావు, సంఘం రాష్ట్ర నాయకులు పొంగులేటి జయరాజు, జిల్లా నాయకులు తుమ్మల ఫ్రాన్సిస్, మంద విజయప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



ఉపాధి పనుల్లో అవకతవకలపై విచారణ



ప్రజాశక్తి-కోదూరు : కోదూరు మండల పరిధిలోని మాచవరం గ్రామంలో ఉపాధి హామీ పనుల్లో భారీ అవకతవకలు జరిగాయని దీని మీద విచారణ నిర్వహించాలని జిల్లా కలెక్టర్కు ఆ గ్రామస్తులు ఫిర్యాదు చేయగా ఈ నేపధ్యంలో విజిలెన్స్ అధికారులు మాచవరం గ్రామంలో విచారణ చేపట్టారు. గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ఉపాధి హామీ కార్మికులు, ఫిర్యాదుదారులు సమక్షంలో విచారణ చేపట్టారు. కూరాకుల ప్రసాద్, కూరాకుల చంద్రశేఖర్, అప్పికట్ల వెంకట నరేంద్రబాబు, కూరాకుల శివయ్య మాచవరం గ్రామంలో గత 15 సంవత్సరాలుగా ఒక్కరే ఫీల్డ్ అసిస్టెంట్గా కొనసాగుతున్నారని, వారి ఇష్టానుసారం ప్రభుత్వ నిధులను దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపించారు. గర్భిణీలకు, సాఫ్ట్వేర్ ఉద్యోగులకు, చిల్లర కొట్టు వ్యాపారులకు, మరణించిన వారికి, దివ్యాంగులకు, వద్దుల కు దొంగ మాస్టర్లు ను సష్టించి మీకు సగం నాకు సగం అంటూ దోపిడీ చేస్తున్నారన్నారు. ఈ విషయంపై కోదూరు మండల స్థాయి అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోకపోవడంతో, జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకు వెళ్ళామని తెలిపారు. విషయంపై విజిలెన్స్ అధికారి శ్రీలత మాట్లాడుతూ గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ చేపట్టినట్లు సంబంధిత నివేదికను ఉపాధి హామీ జిల్లా ఉన్నతాధికారి అంద జేస్తామన్నారు. ఎవరైతే ఉపాధి హామీ పనుల్లో అవకతవకలకు పాల్పడ్డారో వారిపై చర్యలు తీసుకుం టామని తెలిపారు.

విజిలెన్స్ అధికారి సమక్షంలోనే ఫిర్యాదుదారులపై ఫీల్డ్ అసిస్టెంట్ వాగ్వాదం

ఉపాధి హామీ పనుల్లో అవకతవకలు జరిగాయని గ్రామస్తులు ఫిర్యాదు చేయగా దీని మీద జిల్లా కలెక్టర్ నియమించిన విజిలెన్స్ అధికారి సమక్షంలో విచారణ నిర్వహిస్తుండగా ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ ఫిర్యాదుదారులపై వాగ్వాదానికి దిగారు. ఈ విధంగా ఉపాధి పనులు చేయకుండా మాస్టర్లు వేయడంపై గ్రామస్తులు తీవ్ర అగ్రహాన్ని వ్యక్తం చేస్తున్నారు. తక్షణమే ఉపాధి హామీ పనుల్లో నగదును మింగిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, నగదు మొత్తాన్ని రికవరీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

విద్యార్థులకు సత్కారం

ప్రజాశక్తి చల్లపల్లి : మోపిదేవి మండలంలో పదవ తరగతిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులు, మెడిసిన్ లో అత్యుత్తమ ర్యాంకుతో ప్రభుత్వ సీటు సాధించిన విద్యార్థులకు బుధవారం నగదు ప్రోత్సాహంతో ఘనంగా సత్కరించారు. ఎంపీపీ రావి దుర్గావాణి, జడ్పీటీసీ సభ్యులు మెడబలిమి మల్లిఖార్జునరావులు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో మోపిదేవి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన మేడికొండ మోన 578 మార్కులు, పెదకళ్లేపల్లి ఎస్ డి ఎన్ఎస్ఎస్ పాఠశాలకు చెందిన అరజా అక్షయ 569 మార్కులతో మండలంలో ప్రథమ శ్రేణిలో నిలిచి ట్రిపుల్ ఐటీ సీట్లు సాధించారు. మెడిసిన్లో రావివారి పాలెం గ్రామానికి చెందిన ప్రముఖ టీడీపీ నాయకులు రావి చిట్టి బాబు మనుమడు జొన్నలగడ్డ దత్త రామకష్ణ ఆంధ్రప్రదేశ్ స్థాయిలో 292 ర్యాంక్తో ఎంబీబీఎస్ ఉచిత సీటు సాధించారు. ముగ్గురు విద్యార్థులను ఎంపీపీ, జడ్పీటీసీ, సీడీసీ చైర్మన్ నాగేశ్వరరావు, మోపిదేవి ఎస్ఐ సిహెచ్.పద్మలు సత్కరించారు.

అసభ్య పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకోవాలి : టిడిపి

ప్రజాశక్తి-గుడివాడ : తెలుగు మహిళా అధ్యక్షురాలు వంగలపూడి అనిత పై సోషల్ మీడియాలో అసభ్య పోస్టులు పెట్టిన వారిని వెంటనే అరెస్టు చేయాలని తెలుగు మహిళ పట్టణాధ్యక్షురాలు యార్లగడ్డ సుధారాణి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో తెలుగు మహిళా నాయకులు తూము పద్మజ, మాదల సునీత, కొల్లి రమ్య, యలమంచిలి సుష్మా శశికళ, నిమ్మగడ్డ ప్రతిమ, వేమూరి సుజాత, గోరిపర్తి చంద్ర, పలుకుర్తి భాగ్యంలతో కలసి యార్లగడ్డ సుధారాణి మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. వంగలపూడి అనిత పై అసభ్య పోస్టులు పెట్టిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. తెలుగు మహిళల జోలికి వస్తే ఊరుకునేది లేదంటూ చెప్పులు చూపిస్తు హెచ్చరించారు.

త్వరగా సమస్యల పరిష్కారానికి చర్యలు

ఎన్‌టిఆర్ జిల్లా ఇన్చార్జి మంత్రి వనిత

ప్రజాశక్తి-విజయవాడ

సెంట్రల్ నియోజకవర్గ పరిధిలోని అన్ని రకాల సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని రాష్ట్ర హోమ్, ఎన్‌టిఆర్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి తానేటి వనిత అన్నారు. స్థానిక కలెక్టరేట్‌లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో బుధవారం మంత్రి అధ్యక్షతన సెంట్రల్ నియోజకవర్గ స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ జగనన్న సురక్ష కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తూ దీర్ఘకాలంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు పరిష్కారం చూపుతున్నామన్నారు. జిల్లాస్థాయి టీమ్‌లో ఇన్‌ఛార్జి మంత్రి, జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యేలు, జిల్లాకు చెందిన మంత్రులు ప్రతీ నియోజకవర్గంలో సమస్యలను తెలుసుకుని పరిష్కరిస్తున్నట్లు చెప్పారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణువర్ధన్ తమ దృష్టికి తీసుకొచ్చిన సమస్యలను పరిష్కరిస్తామని, నిధులు అవసరమయ్యే వాటికి ఆయా శాఖలకు సంబంధించి అధికారులను అంచనాల నివేదికలను రూపొందించాలని అన్నారు. ఎమ్మెల్యే మల్లాది విష్ణు మాట్లాడుతూ పాకిస్తాన్ కాలనీ, బర్మా కాలనీ, రాధా నగర్ ప్రాంతాల్లో చాలా కాలంగా నివాసం ఉంటున్న గృహాలను క్రమబద్ధీకరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ డిల్లీరావు మాట్లాడుతూ నగర పాలకసంస్థ, రెవెన్యూ అధికారుల సమన్వయంతో నియోజకవర్గ పరిధిలో సమస్యలపై సమీక్షిస్తూ ఎప్పటికప్పుడు పరిష్కరిస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుడ్కర్, సబ్ కలెక్టర్ అదితి సింగ్, నగరపాలక సంస్థ అడిషనల్ కమిషనర్ శ్యామల, యుసిడి ప్రాజెక్టు డైరెక్టర్ శకుంతల తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి తానేటి వనిత




ఎంవిఆర్ విద్యార్థులకు ఉద్యోగావకాశాలు

ప్రజాశక్తి-ఎడ్యుకేషన్: ఇటీవల నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాల విద్యార్థులు ఎనిమిది మంది ఉద్యోగ అవకాశాలు పొందారని ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ డాక్టర్ ఏడుకొండలు తెలిపారు. గవర్నరుపేటలోని ఎంవిఆర్ ఇంజనీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేటివ్ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తమ కళాశాల విద్యార్థులు అనూష ప్రాజెక్టు ప్రయివేట్ లిమిటెడ్ కన్‌స్ట్రక్షన్ కంపెనీలో ఉద్యోగ అవకాశాలు సాధించినట్లు తెలిపారు. సివిల్, మెకానికల్ 2023 పూర్తిచేసిన విద్యార్థులకు గత నెల 28న తమ కళాశాలలో జరిగిన ప్రాంగణ ఎంపికలు నిర్వహించినట్లు తెలిపారు. కంపెనీ సంవత్సరానికి రూ.2 లక్షలకు పైగా వేతనం ఇవ్వనుందని తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ ముత్తవరపు శ్రీనివాసబాబు, సివిల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి డాక్టర్ పి.బాలకృష్ణ, కళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ముత్తవరపు రామకృష్ణ విద్యార్థులను అభినందించారు.

సంక్షేమ పథకాల సమాచారం ఇవ్వండి

ప్రజాశక్తి-విజయవాడ: రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలకు సంబంధించిన సమాచారాన్ని ఇవ్వాలని కోరుతూ విఎంసిలోని 103 విభాగంలో టిడిపి ఫ్లోర్‌లీడర్ నెల్లిబండ్ల బాలస్వామి దరఖాస్తు చేశారు.



రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వైఎస్‌ఆర్ బీమా, వైఎస్‌ఆర్ ఆసరా, చేయూత, కాపు నేస్తం, ఈబిసి నేస్తం, వైఎస్‌ఆర్ పెన్షన్లు, ఇళ్ల పట్టాల పంపిణీ తదితర పథకాలకు సంబంధించి సమాచార హక్కు చట్టం కింద 2019 నుంచి 2023 మార్చి వరకు సంవత్సరాల వారీగా సమాచారాన్ని ఇవ్వాలని బాలస్వామి కోరారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు నవనీతం సాంబశివరావు, చింతా దుర్గారావు, మురళీకృష్ణంరాజు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-విజయవాడ: నవజీవన్ బాల భవన్ ఆధ్వర్యంలో పెజ్జోనిపేట లోని నీతోడు మానసిక వికాస కేంద్రం లో నవజీవన్ పూర్వ విద్యార్థుల కుటుంబాలకు నిత్యావసర సరుకులను బుధవారం పంపిణి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన నవజీవన్ బాల భవన్ ఆడ్మినిస్ట్రేషన్



డైరెక్టర్ ఫాదర్ తంబీ జోసెఫ్ మాట్లాడుతూ కుటుంబ వ్యవస్థ బలంగా ఉండాలని కోరారు. కుటుంబంలోని వ్యక్తులు కలిసికట్టుగా ఉండాలన్నారు. పిల్లల మంచి చెడ్డలను గమనించుకొని సక్రమమైన మార్గములో పెట్టాలని కోరారు. అన్ని విధాలుగా సలహాలు మరియు అవసరమైన సహాయాన్ని నవజీవన్ బాల భవన్ అందిస్తుందన్నారు. అందరం కలిసి బాలల అభివద్ధికి దోహదపడాలని కోరారు నవజీవన్ బాల భవన్ ప్రోగ్రాం మేనేజర్ గోళ్ళమూడి శేఖర్ బాబు మాట్లాడుతూ కుటుంబంలోని వ్యక్తిని తీర్చిదిద్దడంలో కుటుంబ పాత్ర ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. కుటుంబంలోని తల్లిదండ్రులు, అన్నారు, ప్రతి నెలా నిత్యావసర సరుకులు పంపిణి, కుటుంబాల జీవనోపాధికి అవసరమైన సహాయం, వారి నివసిస్తున్న గహాలకు మరమ్మతులు లాంటి కార్యక్రమాలతో వారి కుటుంబాన్ని బలోపేతం చేస్తూ కుటుంభ వ్యవస్థకి ప్రాముఖ్యత ఇస్తున్నామన్నారు. ఈ కార్యక్రమములో నవజీవన్ బాల భవన్ జోనల్ కోఆర్డినేటర్స్ యం డి వసంత కుమారి, బి రమేష్, కె ప్రియాంక, యస్ జాకబ్ రాజు, యస్ కె నజ్మా తదితరులు పాల్గొన్నారు.

'కృష్ణా' రిటైనింగ్ వాల్‌ను గడువులోగా పూర్తి చేయాలి

సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్



ఇంజనీరింగ్ అధికారులతో మాట్లాడుతున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి-విజయవాడ: రానున్న వరదలను దృష్టిలో ఉంచుకొని నాణ్యతా ప్రమాణాలతో నిర్దేశించిన గడువులోగా కృష్ణలంక రిటైనింగ్ వాల్ నిర్మాణ పనులను పూర్తి చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు దోనేపూడి కాశీనాథ్ డిమాండ్ చేశారు. కృష్ణలంక 20, 21 డివిజన్ల పరిధిలో నిర్మాణం జరుగుతున్న కృష్ణానది పరివాహక ప్రాంత రిటైనింగ్ వాల్ నిర్మాణ పనుల తీరును సిపిఎం బృందం బుధవారం పరిశీలించింది. ఈ సందర్భంగా కాశీనాథ్ మాట్లాడుతూ రిటైనింగ్ వాల్ నిర్మాణాన్ని 24 నెలల్లో పూర్తి చేయాల్సి ఉన్నా పనుల తీరు చేస్తే అసాధ్యమని తెలుస్తోందన్నారు. ఇప్పటికైనా అధికారులు పనుల్లో వేగాన్ని పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం తూర్పు నగర కార్యదర్శి వర్గ సభ్యులు పి.కృష్ణ, బత్తుల చిన్నారావు, నగర కమిటీ సభ్యులు కోరాడ రమణ, శివాజి, నాయకులు కె లక్ష్మీనారాయణ, ఎ లక్ష్మణకుమార్, కుమార్, గోపి, కోటి తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న వెస్ట్ ఏసిపి హనుమంతరావు

మహిళా పోలీసులు బాధ్యతగా వ్యవహరించాలి

ప్రజాశక్తి-వన్‌టౌన్

విధుల్లో మహిళా పోలీసులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని వెస్ట్ జోన్ ఏసిపి. డా.కె.హనుమంతరావు తెలిపారు. వన్‌టౌన్‌లోని ఓ ఫంక్షన్ హాల్లో వెస్ట్ డివిజన్‌లోని సచివాలయ మహిళా పోలీసులతో ఏసిపి హనుమంతరావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి కొన్ని సూచనలు, సలహాలు ఇచ్చారు. ఏసిపి హనుమంతరావు మాట్లాడుతూ సచివాలయ మహిళా పోలీసులు తమ జాబ్ చార్టు ప్రకారం విధులను సక్రమంగా నిర్వహించాలన్నారు. కుటుంబంలో ఏర్పడే విబేధాలు వంటి వాటిని తమ పరిధిలోని పోలీస్‌స్టేషన్ల సిఐల దృష్టికి తీసుకురావాలని ఏసిపి హనుమంతరావు వివరించారు. ఈ సమావేశంలో టూటౌన్ సిఐ సుబ్రహ్మణ్యం, వన్‌టౌన్ సిఐ రావి సురేష్ రెడ్డి, ఇబ్రహీంపట్నం సి.ఐ. శ్రీనివాసరావు, ఎస్ఐలు తదితరులు పాల్గొన్నారు.

అంజయ్యచౌదరి సేవలు ప్రశంసనీయం

ప్రజాశక్తి-వన్‌టౌన్: తానా మాజీ అధ్యక్షులు అంజయ్య చౌదరి సేవలు ప్రశంసనీయమని కష్ణా మిల్క్ యూనియన్ ఛైర్మన్ చలసాని ఆంజనేయులు కొనియాడారు. రెండు సంవత్సరాలు తానా అధ్యక్షులుగా సమర్థవంతంగా పదవీ బాధ్యతలు నిర్వహించి ఇటీవల పదవీ కాలం ముగిసిననందున బుధవారం అమెరికాలోని లావు అంజయ్యచౌదరి నివాసంలో ఆయన్ను కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా ఆంజనేయులు మాట్లాడుతూ అంజయ్య చౌదరి దశాబ్దంపైగా తానా సంస్థకు సేవలందించారని, గడిచిన రెండు సంవత్సరాలుగా తానా అధ్యక్షుడిగా అనేక అభివద్ధి, సేవా కార్యక్రమాలు నిర్వహించి ప్రపంచ వ్యాప్తంగా ప్రశంసలు అందుకున్నారని చెప్పారు. కొన్ని సేవా కార్యక్రమాలు కష్ణా మిల్క్ యూనియన్ భాగస్వామ్యంతో పాడి రైతులకు అందించడం చాలా



సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంజయ్యచౌదరి సతీమణి నటాషా, తల్లిదండ్రులు లావు సాంబశివరావు, శివరాణి పాల్గొన్నారు.

డాక్టర్ సమరంకు ఘన సత్కారం



డాక్టర్ సమరంను సన్మానిస్తున్న కలెక్టర్ డిల్లీరావు

ప్రజాశక్తి-విజయవాడ అర్బన్

పలు సామాజిక కార్యక్రమాలతో పాటు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీకి నిరుపమాన సేవలు అందిస్తున్న డాక్టర్ జి.సమరం జాతీయ అవార్డు అందుకోవడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు అన్నారు. భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము చేతుల మీదగా జాతీయ అవార్డు అందుకున్న ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ డాక్టర్ జి.సమరంను బుధవారం నగరంలోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాల్‌లో సన్మానించారు. ఈ సందర్భంగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు, జిల్లా కలెక్టర్ ఎస్.డిల్లీరావు మాట్లాడుతూ సమాజానికి ఏదో చేయాలనే తపన సమరంకు ఉందన్నారు. కోవిడ్ సమయంలో 50 వేలకు పైగా మెడికల్ కిట్లను అందించడంతో పాటు అత్యవసర సమయంలో ఆక్సిజన్ కాన్సన్‌ట్రేటర్లను అందించి ఎంతో మంది ప్రాణాలను కాపాడారన్నారు. టిబి రోగులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేసి క్షయ వ్యాధి అదుపులో తమ వంతు సహకారాన్ని అందించారన్నారు. రక్తదాన శిబిరాలను ఏర్పాటు చేసి అత్యవసర సమయంలో రోగులకు రక్తాన్ని అందించారన్నారు. జాతీయ స్థాయిలో పద్మ, పద్మశ్రీ అవార్డులను కూడా పొందాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ ఇళ్ల రవి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు కె.రమేష్, డిఎల్‌వో డాక్టర్ ఉషారాణి, రెడ్‌క్రాస్ జిల్లా మేనేజ్‌మెంట్ సభ్యులు డాక్టర్ డిఎస్‌విఎస్ బాలసుబ్రమణ్యం, ఎం.అనురాధ, పి.లలిత, బి.అనిల్‌కుమార్, డాక్టర్ శ్రీకరి ప్రసాద్ పాల్గొన్నారు.

కియా సెల్టోస్ ఫ్రీ బుకింగ్స్ ప్రారంభం

ప్రజాశక్తి-విజయవాడఅర్బన్

కియా మోటార్స్ సరికొత్త సెల్టోస్ కార్లకు సంబంధించి ఫ్రీ బుకింగ్స్ ప్రారంభించినట్లు సంస్థ ఇన్‌ఛార్జి కె.ఎస్. ఆర్ ప్రసాద్ తెలిపారు. నగరంలోని కియా సంస్థ కార్యాలయం నందు ఆయన మాట్లాడుతూ కియా ఇండియా ఇటీవలే సరికొత్త సెల్టోస్ కారును విడుదల చేసిందని ఇది ఎంతగానో ఆకట్టుకుంటుందని తెలిపారు. కియా సెల్టోస్ వాహనాలు ఒక మిలియన్ ప్రొడక్షన్స్ దాటిన సందర్భంగా సంబరాల్లో భాగంగా సరికొత్తగా నూతన ఆవిష్కరణగా సెల్టోస్ తీసుకువచ్చినట్లు తెలిపారు. ఈకొత్త వాహనంలో ఆధునిక డిజైన్, 17 రకాలైన ఫీచర్స్‌తో అందుబాటులోకి వచ్చిందన్నారు. అత్యంత ఆధునికమైన లెవల్ 2ఏడీఏఎస్ ఎంతో ఆకట్టుకుంటుందని తెలిపారు. 32 రకాల భద్రతా ఫీచర్స్‌తో లభిస్తుందని అన్ని కియా డీలర్ల వద్ద ఫ్రీ బుకింగ్స్ ప్రారంభించినట్లు తెలియచేశారు.